RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 281 వెల - రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 21, ఫిబ్రవరి 2023



# హైదరాబాద్‌కు మరో పెట్టుబడి

**జీనోమ్ వ్యాలీలో గ్లాండ్ ఫార్మా రూ.400 కోట్ల పెట్టుబడి**



హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): ప్రముఖ ఫార్మా కంపెనీ గ్లాండ్ ఫార్మా జీనోమ్ వ్యాలీలో తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. కొత్తగా రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. దాంతో మరో మిగతా... 2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,


## కార్పెట్‌పై నడుస్తూ పడిపోయిన తమిళిసై

- అప్రమత్తం అయి లేపిన అంగరక్షకులు
- ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

చెన్నై,ఫిబ్రవరి20(ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై కిందపడ్డారు. తమిళనాడులో జరిగిన హైబ్రిడ్ రాకెట్ లాంచ్ ఈవెంట్‌కు హాజరైన



తమిళి సై.. కార్పెట్‌పై నడుస్తున్న సమయంలో ఒక్క సారిగా కిందపడిపోయారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది గవర్నర్‌ను పైకి లేపారు. ఈ ఘటనలో ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు. కానీ తాను కిందపడిన ఈ వార్త టీవీల్లో హైలైట్ అవుతుందంటూ సరదాగా అన్నారు. హైబ్రిడ్ రాకెట్ లాంచ్ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ తమిళిసై వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ప్రసంగించారు. ఆ తర్వాత ఆమె మిగతా... 2లో



### శివుడి ముందు నంది ఎలాగో తెలంగాణ సెక్రటేరియట్ ముందు

# అమరవీరుల జ్యోతి స్మారక భవనం అలాగే...

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలను అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న స్మారక భవనం తెలంగాణ అమరవీరుల జ్యోతి. రాష్ట్ర రాజధాని హైదరాబాదు హుస్సేన్ సాగర్ సమీపంలోని జలదృశ్యంలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1969లో జరిగిన తొలి ఉద్యమంతో పాటు మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది ప్రాణాలు అర్పించారు.

తెలంగాణ ఉద్యమానికి అనునిత్యం ప్రేరణగా నిలిచిన అమరవీరుల త్యాగ ఫలం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచేందుకు శాశ్వత స్మృతిచిహ్నాన్ని ప్రభుత్వం నిర్మిస్తున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమరవీరుల స్మృత్యర్థం అత్యాధునిక స్మారక భవనాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. అలాగే దాదాపుగా ఈ భవన నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ స్మారక భవనంలో తెలంగాణ చరిత్రకు సంబంధించిన సకల వివరాలను తెలియజేసేలా ఏర్పాటుచేయనున్నారు.

ఐదు అంతస్తుల్లో నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణానికి దాదాపు 100 కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

1200 టన్నుల స్టీల్‌తో మొదటి నుంచి చివరి అంతస్తు వరకు అమరజ్యోతి నిర్మాణం జరుగుతోంది. పైన 54 X 37 మీటర్ల ప్రమిద ఉంటుంది.

ఈ ప్రమిదపై 26 మీటర్ల ఎత్తున వెలుగుతున్న జ్యోతిని నిర్మిస్తున్నారు. ఈ జ్యోతి నిరంతరం వెలుగుతూనే ఉంటుంది. మూడో అంతస్తు నుండి అమరుల జ్యోతికి నివాళులు అర్పించడం, అమరుల జ్యోతి చుట్టూ ప్రదక్షిణలు చేయవచ్చు.

తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్ర, తెలంగాణ మహానుభావులకు సంబంధించిన ఫొటోలు, ఇతర రూపాల్లో తెలియజేయడానికి ఏర్పాట్లు చేయనున్నారు. అత్యాధునిక గ్రంథాలయాన్ని మిగతా... 2లో



## ఉద్యోగుల యూ ట్యూబ్ ఛానళ్లపై నిషేధం

- ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా పేర్కొన్న కేరళ
- అలాంటి ఛానళ్లను మూసేయాలంటే ఆదేశాలు

తిరువనంతపురం,ఫిబ్రవరి20(ప్రజామంటలు): కేరళలో పినరయి విజయన్ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఏ ఉద్యోగి కూడా యూ ట్యూబ్ ఛానల్ ను నడపరాదని ఆదేశించింది. ఎవరైనా యూట్యూబ్ ఛానళ్లు నిర్వహిస్తే మిగతా... 2లో




## అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇస్తూనే ఉంటాం

- పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు
- బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ సంజీవ్ చద్దా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(ప్రజామంటలు): అదానీ గ్రూప్‌నకు రుణాలు కొనసాగుతాయంటూ బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మిగతా... 2లో



## ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలి

- ప్రజలే నేరుగా ఎన్నికునే చర్య తీసుకోవాలి
- మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే డిమాండ్

ముంబై,ఫిబ్రవరి20(ప్రజామంటలు): ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలని మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. ప్రజల ద్వారానే దానిని ఎన్ను కోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. శివసేన పార్టీ పేరు,ఎన్నికల గుర్తును మిగతా... 2లో



### ముగిసిన తారకరత్న

## అంత్యక్రియలు

**చితికి నిప్పంటించిన తండ్రి మోహనకృష్ణ**

**కన్నీటి పర్యంతం అయిన కుటుంబ సభ్యులు**

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): నందమూరి తారకరత్న అంత్యక్రియలు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ముగిశాయి. ఫిలించాంబర్ నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర కొనసాగింది. వైకుంఠ రథంలో చంద్రబాబు, బాలకృష్ణ, తారకరత్న కుటుంబసభ్యులు ఉన్నారు. తారక్, కల్యాణ్? రామ్, నారా లోకేశ్ కూడా అంత్యక్రియలకు హాజరయ్యారు. తారకరత్న పాడెను బాలకృష్ణ, నందమూరి కుటుంబీకులు మోశారు. తండ్రి మోహన కృష్ణ చేతుల మీదుగా అంతిమ మిగతా... 2లో

### రైతు సంక్షేమ పథకాలతో

## మోడీలో కలవరం

**అందుకే కెసిఆర్‌ను నిలువరించే కుట్రలు**

**మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపణలు**

**రైతుబంధు సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా చింతరెడ్డి ప్రమాణం**

నల్లగొండ,ఫిబ్రవరి20(ప్రజామంటలు): రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, రైతు పథకాలు ప్రధాని మోదీని కలవరపెడుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే భయంతో మోదీ అండ్ గ్యాంగ్ సీఎం కేసీఆర్‌ను నిలువరింపజేసే కుట్ర చేస్తున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. రైతుబంధు సమితి నల్లగొండ జిల్లా కొత్త అధ్యక్షుడిగా



ఎన్నికైన చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

దేశంలో ఎక్కడా అమలు కాని సంక్షేమ పథకాలతో పాటు ప్రధానంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు అమలు చేసే 24 గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా, మిగతా... 2లో



### కంటోన్మెంట్‌కి ఉపఎన్నిక

## నిర్వహిస్తారా..?

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు):సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న ఆదివారం కన్నుమూశారు. దీంతో తెలంగాణ అసెంబ్లీలో ఒక సీటు ఖాళీ అయింది. అయితే ఆ సీటుకి ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం లేదు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. సీఎం కేసీఆర్‌తో పాటు పలువురు నేతలు సంతాపం తెలిపారు. నేడు బన్సీలాల్‌పేట శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబసభ్యులు వెల్లడించారు. సాయన్నకు భార్య గీత, ముగ్గురు కుమార్తెలు నమ్రత, లాస్య నందిత, నివేదిత ఉన్నారు. వీరిలో లాస్య నందిత గతంలో జీహెచ్ఎంసీ కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 1951 మార్చి 5న జన్మించిన సాయన్న.. డిగ్రీ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు.సిండికేట్ బ్యాంక్ ఉద్యోగిగా ఉన్నప్పుడు ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీలో చేరారు. 1986లోగా బల్దియా ఎన్నికల్లో కార్పొరేటర్‌గా మిగతా... 2లో



## రష్యాకు షాకిచ్చిన జోబైడన్

- అకస్మాత్తుగా కీవ్‌లో ప్రత్యక్షం
- ఉక్రెయిన్ యుద్ధానికి ఏడాది పూర్తవ్వడంతో మద్దతు

కీవ్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రష్యాకు షాకిచ్చారు. అకస్మాత్తుగా ఆయన ఉక్రెయిన్‌లో ప్రత్యక్షమయ్యారు. కీవ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమయ్యారు. రష్యా కారణంగా మరణించిన మిగతా... 2లో

## ప్రజానాడి




# మోటార్లకు మీటర్లు పెడతామన్నది కేసీఆరే

- రుణం ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసారు
- బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీపై ఇంతవరకు డీపీఆర్ ఇవ్వలేదు
- కేంద్రం ఇచ్చిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు లెక్కలు
- నిరూపించేందుకు నేను సిద్ధం.. బహిరంగ చర్చకు సిద్ధమా?
- డేట్-టైమ్ ఫిక్స్ చెయ్.. నేను రెడీ!
- కేసీఆర్‌కు బండి సంజయ్ సవాల్



హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. డేట్-టైమ్ ఫిక్స్ చెయ్, నేను రెడీ అంటూ ఛాలెంజ్ చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని గ్రామంలో జైలు నుండి విడుదలైన కమలాపూర్ కార్యకర్తలను పరామర్శించిన బండి సంజయ్ ఈ వాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ పై మండిపడ్డారు. మోటార్లకు మీటర్లు పెడతామన్నది కేసీఆరే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రుణం ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీపై ఇంతవరకు డీపీఆర్ ఇవ్వని మాట నిజం కాదా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మిగతా... 2లో

## పోలీస్ వ్యవస్థ దిగజారింది

**కెసిఆర్ మోచేతి నీళ్లు తాగుతున్నారు: బండి**

2 లో



## మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు

- తెలంగాణ విద్యాశాఖ నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నారు. ఒంటిపూట బడి సమయాల్లో అన్ని పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని విద్యాశాఖ ఆదేశించింది. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరుగుతాయి.మిగిలిన తరగతులకు ఏప్రిల్ 12 నుంచి జరుగుతాయి. ఏప్రిల్ 23 నుంచి జూన్ 11వ తేదీ వరకు పాఠశాలలకు ఈ ఏడాది వేసవి సెలవులను ఇవ్వనున్నారు.

# పోలీస్ వ్యవస్థ దిగజారింది

### కెసిఆర్ మోచేతి నీళ్లు తాగుతున్నారు: బండి

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. బీఆర్ఎస్- బీజేపీ ఘర్షణలో జైలుకు వెళ్లి వచ్చిన బీజేపీ కార్యకర్తలను బండి సంజయ్ సన్మానించారు. పోలీసులు కేసీఆర్ మోచేతుల నీళ్లు తాగుతుండ్రని ఆరోపించారు. పోలీసులకు కొట్టే అధికారం ఎవరిచ్చిండ్రని ప్రశ్నించారు. గూండాలకు తుపాకుల లైసెన్సు ఇస్తారా..?అని నిలదీశారు. ఈనెల 5న బీఆర్ఎస్ గూండాలు తమ కార్యకర్తలపై దాడి చేశారని బండి సంజయ్ ఆరోపించారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో మూర్ఖత్వపు బీఆర్ఎస్ ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈటల విజయం సాధించారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఈప్రాంతంలో ఈటలకు ప్రోటోకాల్ పాటించడం లేదని విమర్శించారు. ఈటల కాన్వాయ్ పై రాళ్లతో దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్తలైతే తమ కార్యకర్తలపై కేసులు పెడతారా..?అని ప్రశ్నించారు.

# ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

షిండే వర్గానికి ఈసీ కేటాయించడంపై ఆయన మరోసారి మండిపడ్డారు. సోమవారం మీడియాతో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడారు. ఒక అధికార పార్టీ పేరు, చిహ్నాన్ని నేరుగా ఒక వర్గానికి ఇచ్చిన సందర్భం ఇప్పటి వరకు లేదన్నారు. ఈ అంశం సుప్రీంకోర్టులో ఉండగా ఈసీ తొందరపాటుతో ఈ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాముడి ధనుస్సును రావణుడు పట్టుకోలేడంటూ పరోక్షంగా షిండే వర్గంపై మండిపడ్డారు. కాగా, మీరంతా ఇక్కడకు ఎందుకు వచ్చారని రిపోర్టర్లను ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు. తన దగ్గర ఏమీ లేవని, తన నుంచి అన్నీ దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవతలి వర్గం శివసేన పేరు, గుర్తు తీసుకున్నప్పటికీ ఠాక్రే పేరు తీసుకోలేరని ఉద్వేగంతో అన్నారు. 'బాలాసాహెబ్ ఠాక్రే కుటుంబంలో పుట్టడం నా అదృష్టం. కేంద్రం సహాయంతో వారు దానిని పొందలేరు' అని వ్యాఖ్యానించారు. దొంగలు తన ఇంట్లోకి చొరబడి అన్నీ దోచుకున్నారంటూ షిండే వర్గాన్ని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య సంస్థల సహాయంతో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ నాశనం చేస్తోందని ఉద్ధవ్ ఠాక్రే ఆరోపించారు. శివసేన పేరు, గుర్తును షిండే వర్గానికి ఈసీ కేటాయించడం వెనుక బీజేపీ కుట్ర ఉందని విమర్శించారు. మమతా బెనర్జీ, శరద్ పవార్, నితీష్ కుమార్, ఇంకా అనేక మంది తనకు మద్దతుగా ఫోన్ కాల్స్ చేసి మాట్లాడినట్లు తెలిపారు. 'ఈ రోజు బీజేపీ మాకు ఏం చేసిందో, రేపు ఎవరితోనైనా ఇలాగే చేయవచ్చు. ఇదే కొనసాగితే 2024 తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికలు ఉండవు. నియంతృత్వం నగ్నంగా నృత్యం చేస్తుంది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. హిందుత్వాన్ని తాను ఎప్పటికీ విడిచి పెట్టలేదన్న ఉద్ధవ్ ఠాక్రే, హిందువు ఎవరో ఇప్పుడు మాట్లాడాలి అని అన్నారు. ఈసీ నిర్ణయానికి వ్యతిరేకంగా తాము దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం నుంచి విచారణ ప్రారంభిస్తుందని వెల్లడించారు.

# రష్యాకు షాకిచ్చిన జోబైడన్

**మొదటి పేజీ తరువాయి..**

సైనికుల స్మారకం వద్ద నివాళులర్పించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై ఏడాది అయింది. ఈ తరుణంలో రెండు దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త తలు నెలకొన్న తరుణంలో బైడెన్ అకస్మాత్తుగా ఉక్రెయిన్‌లో పర్యటించడం కలకలం రేపుతోంది. ఉక్రెయిన్ ప్రజలకు మద్దతు తెలిపేందుకు బైడెన్ వచ్చినట్లు భావిస్తున్నారు. భయపడవద్దని, తాము న్నామని భరోసా ఇచ్చేందుకే బైడెన్ ఆలస్యంగానైనా ఉక్రెయిన్‌లో అడుగుపెట్టారు.

# మోటార్లకు మీటర్లు పెడతామన్నది కేసీఆరే

**మొదటి పేజీ తరువాయి..**

తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కలన్నీ తప్పే అని ఆరోపించారు. నిరూపించేందుకు నేను సిద్ధం.. బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. దమ్ముంటే డేట్, టైం, వేదిక ఫిక్స్ చేసి నా సవాల్ ను స్వీకరించాలని అన్నారు. బీజేపీ కార్యకర్తలను వేధిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కేసీఆర్ మోచేతి నీళ్లు తాగుతూ కొందరు పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా మారారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్ల అంతు చూస్తామన్నారు. బిచ్చమెత్తుకునేలా చేస్తామన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతాం రుణాలివ్వండి అంటూ రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి లేఖ రాసిందని చెప్పారు బండి సంజయ్. అయినప్పటికీ కేంద్రమే మోటార్లకు మీటర్లు పెట్టాలంటూ బెదిరిస్తోందంటూ ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పడం సిగ్గు చేటన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపైనా రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలేనని అన్నారు. కేంద్రం తెలంగాణకు ఇస్తున్న నిధుల విషయంలో ముఖ్యమంత్రి చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. ఈ మూడు అంశాలపై బహిరంగ చర్చకి రావాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దమ్ముంటే డేట్, టైం ఫిక్స్ చేసి నా సవాల్‌ను స్వీకరించాలని ఛాలెంజ్ విసిరారు.

# హైదరాబాద్‌కు మరో పెట్టుబడి

**మొదటి పేజీ తరువాయి..**

500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపింది. ఇవాళ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశం అనంతరం గ్లాండ్ ఫార్మా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇదే విషయాన్ని మంత్రి కేటీఆర్ తన అధికారిక ట్విటర్ ఖాతాలో ప్రకటించారు. జీనోమ్ వ్యాలీలో గ్లాండ్ ఫార్మా తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తున్నదని ప్రకటించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. కొత్తగా రూ.400 కోట్ల పెట్టుబడితో బయాలజికల్స్ లాంటి అడ్వాన్స్ ఏరియాల్లో 500 ఉద్యోగాల సృష్టి జరుగనుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర లైఫ్ సైన్సెస్, జీనోమ్ వ్యాలీల శక్తి నిత్యం బలోపేతమవుతోందని పేర్కొన్నారు.

# శివుడి ముందు నంది ఎలాగో తెలంగాణ సెక్రటేరియట్ ముందు అమరవీరుల జ్యోతి స్మారక భవనం అలాగే...

**(మొదటి పేజీ తరువాయి)**

సైతం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ తెలంగాణ అమర రుల జ్యోతి స్మారక భవనం పనులు పూర్తిగా చివరి దశకు చేరుకున్నట్లుగానే ఉంది 2023 సం. చివరి కల్లా ఈ భవనం ప్రారంభమవడానికి ముహూర్తం దాదాపు ఖరారు అయినట్లుగా కనిపిస్తుంది.

అయితే కెసిఆర్ సార్ ఎన్నో తన తరహా ఆలోచన విధానాలతో ప్రగతిని ముందుకు తీసుకెళ్తుంటారు. రాజకీయాల విషయం ఏమైనప్పటికి అమరవీరుల సంస్మరణ గా ఏర్పాటు చేస్తున్న ఈ అమరవీరుల స్మారక జ్యోతి భవనం తెలంగాణ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది అలాగే కలకాలం కెసిఆర్ సార్ పేరు సువర్ణ అక్షరాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల మదిలో ఉండిపోతుంది అనేది తన అభిమానుల అభిప్రాయం.

ఇకనుండి తెలంగాణ సెక్రటేరియట్ లో బంగారు తెలంగాణ ఏర్పాటు కోసం జరిగే పాలనావిధం, రాష్ట్ర అభివృద్ధి విషయాలు ఏవైనా అమర వీరుల జ్యోతి సాక్షిగానే ఉంటుంది అని పలు సందర్భాల్లో అధికార పక్షం కూడా ప్రతినబూనారు.

ఈ కట్టడాలను తాత్కాలిక సెక్రటేరియట్ బీఆర్కే భవన్ నుండి చూసినట్లు అయితే శివుడి ముందు నంది లా తెలంగాణ సెక్రటేరియట్ ముందు అమరవీరుల సంస్మరణ జ్యోతి భవనం ఉండడం ఔరా ఏమి ఆలోచన !!! అని విపక్షాలు సైతం కెసిఆర్ ఆలోచనల పై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



- సిరిసిల్ల రాజా విక్రాంత్ శర్మ.
9963349493.

# తారకరత్న మరణం బాధాకరం

- ఫిల్మ్ ఛాంబర్‌లో నివాళి అర్పించిన తలసాని
- మోకిల నుంచి భౌతిక కాయం ఫిల్మ్ నగర్‌కు తరలింపు
- అభిమానులు, సినీ ప్రముఖులు అనేకులు నివాళి

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): నందమూరి తారకరత్న మరణం చాలా బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఫిలింఛాంబర్‌లో తారకరత్న భౌతికకాయానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. తారకరత్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ.. 40 ఏళ్ల వయస్సులోనే తారకరత్న చనిపోయవడం విచారకరమని ఆవేదన చెందారు. 20 ఏళ్లలోనే పరిశ్రమలోకి అడుగుపెట్టి 24కు సినిమాల్లో నటించారని తెలిపారు. తాత ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడవాలనుకున్నారన్నారు. తారకరత్న కుటుంబానికి, నందమూరి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రార్థించారు. తారకరత్న అంత్యక్రియలు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో నిర్వహించేందుకు ముందు ఆయన భౌతిక కాయాన్ని ఫిల్మ్ నగర్ తరలించారు. మోకిల నుంచి తారకరత్న పార్థివదేహం ఫిలిం ఛాంబర్‌కు చేరుకుంది. అభిమానుల సందర్శనార్థం ఫిలిం ఛాంబర్‌లోనే మధ్యాహ్నం వరకు భౌతికకాయాన్ని ఉంచనున్నారు. సాయంత్రం మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించను న్నారు. ఈ క్రమంలో నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున ఫిలిం ఛాంబర్‌కు తరలివచ్చారు. తారకరత్న శనివారం రాత్రి బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో కన్నుమూశారు. టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు జనవరి 27న కుప్పం వెళ్లిన ఆయన.. అక్కడ గుండెపోటుకు గురై



తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. జనం మధ్యనే ఒక్కసారిగా కుప్పకూలిన తారకరత్నను పార్టీ కార్యకర్తలు వెంటనే కుప్పంలోని కేసీ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం పీఈఎస్ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అదే రోజు రాత్రి గ్రీన్ చానల్ ద్వారా ఆయన్ను బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుకు గురైన సమయంలో తారకరత్న మెదడు కు దాదాపు 45 నిమిషాలు రక్తప్రసరణ ఆగిపోవడంతో మెదడులోని కొంతభాగం దెబ్బతిన్నట్లు వైద్యులు గుర్తించారు. అప్పటి నుంచి వైద్యులు ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. కాగా.. శివరాత్రి రోజున తారకరత్న తుదిశ్వాస విడిచారు. ఆదివారం పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హైదరాబాద్ మోకిలలోని తారకరత్న నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఆయన పార్థివదేహాన్ని చూసి బాలకృష్ణ భావద్వేగానికి లోనయ్యారు. చిరంజీవి, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, అశ్వినిదత్, రాజశేఖర్, ఆలీ, నారా రోహిత్, రవిబాబు తదితరులు తారకరత్న భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా జనవరి 27న నారా లోకేష్ తోపాటు తారకరత్న యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు.. ఒక్కసారిగా కిందపడిపోవడంతో వెంటనే కుప్పంలోని కేసీ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. అదే రోజు రాత్రి బెంగళూరు నుంచి హైదరాబాద్ మోకిలోని తారకరత్న నివాసానికి పార్థివదేహాన్ని తరలించారు.

# రైతు సంక్షేమ పథకాలతో మోడీలో కలవరం

**మొదటి పేజీ తరువాయి..**

రుణ మాఫీ మోదీ సర్కార్‌ను కలవర పెడుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే భయంతో మోదీ అండ్ కో సీఎం కేసీఆర్‌ను నిలువరించి ఈ పథకాలు ఆపివేయాలని ఎలాన్ చేస్తున్నట్లు తెలిపారు. 27 ఏండ్లుగా గుజరాత్‌లో, 22 ఏండ్లుగా మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ, ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, జార్ఖండ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉండి ఎందుకు 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దేశంలో బీజేపీ చేస్తున్న దేశ ద్రోహం గురించి సీఎం కేసీఆర్ రెండు గంటల పాటు చెప్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు ఎందుక సమాధానం ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ గురించి, ఇక్కడి పథకాల గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని, దీనిపై ప్రశ్నిస్తారనే భయంతోనే ముఖ్యమంత్రిని నిలువరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో 140 కోట్ల ప్రజల సొమ్మును దోచుకుంటూ ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటూ అదానీ వంటి వాళ్లను పెంచితే.. ఆయన నిర్వాకం వల్ల రూ.15 లక్షల కోట్లు గంగ పాలైందన్నారు. అనంతరం రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ రైతులకు ఇచ్చే 24 గంటల కరెంట్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, ఇతర పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం, 46వేల చెరువుల పూడికతీత, 19లక్షల పంపు సెట్లకు 24 గంటల కరెంట్, రైతులకు పెట్టుబడి, రైతు బీమా, పంట కొనుగోళ్లు విధానం చూసి పంజాబ్ సీఎం భగవంత్ మానే ఎంతో ఆశ్చర్యపోయి ప్రశంసించినట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ఛత్తీస్‌గఢ్ వ్యవసాయ శాఖ మంత్రి కూడా ఇలాంటి అభివృద్ధి ఎక్కడా చూడలేదని అన్నారన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్‌కుమార్, షీప్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి పాల్గొన్నారు.

# ముగిసిన తారకరత్న అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి..

సంస్కారాలు జరిగాయి. తారకత్నకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రజలు, అభిమానులు, టీడీపీ నేతలు భారీగా తరలివచ్చారు. బెంగళూరు హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 23 రోజుల తర్వాత తారకరత్న మరణించారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తారకరత్నకు కుటుంబ సభ్యులు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. తండ్రి మోహన్‌కృష్ణ చేతుల మీదుగా అంత్యక్రియలు పూర్తయ్యాయి. తారకరత్న



చితికి మోహనకృష్ణ నిప్పుపెట్టారు. చివరిసారి తారకరత్న నుదిటిపై తండ్రి మోహనకృష్ణ ముద్దుపెట్టి కన్నీరుమున్నీరయ్యారు. ఈ దృశ్యాలు అక్కడున్న వారిని సహా, టీవీలలో చూసిన వారిని కలచివేశాయి. కాగా తారకరత్న పాడెను చిన్నాన్న రామకృష్ణ, బాలకృష్ణ, ఇతర బంధువులు మోసి రుణం తీర్చుకున్నారు. భారమైన హృదయాలతో తారకరత్నను చంద్రబాబు, ఎంపీ విజయసాయి, బాలకృష్ణ, టీడీపీ నేత అచ్చెన్నాయుడు, కుటుంబసభ్యులు, అభిమానులు సాగనంపారు. అంత్యక్రియల్లో నందమూరి కుటుంబసభ్యులు, టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ పాల్గొన్నారు. అంతకుముందు ఫిల్మ్‌ఛాంబర్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్తానం వరకు కొనసాగింది. ఆయనను కడసారి చూసేందుకు భారీగా అభిమానులు, నందమూరు ఫ్యాన్స్ తరలివచ్చారు. వివాద రహితుడైన తారకరత్న అంటే అందరికీ అభిమానమే.. ప్రతి విషయాన్ని ఆయన ఎంతో పాజిటివ్‌గా తీసుకునేవారట. అందుకే తారకరత్నను కడసారి చూసేందుకు భారీగా తరలి వచ్చారు. తారకరత్నతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్, కేంద్ర మాజీమంత్రి పురందేశ్వరి సైతం అంతిమయాత్రలో పాల్గొన్నారు. తారకరత్నను ఆసుపత్రిలో చేర్చినప్పటి నుంచి ఇప్పటివరకు అన్నీబాలకృష్ణే దగ్గరుండి చూసుకున్నారు. అంత్యక్రియలు కూడా బాలకృష్ణ సూచనలతోనే నిర్వహించారు. మృత్యువుతో 23 రోజులుగా పోరాడిన నందమూరి తారకరత్న(40) శనివారం రాత్రి బెంగళూర్‌లోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన భౌతికకాయాన్ని బెంగళూర్ నుంచి రోడ్డు మార్గంలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలోని తన నివాసానికి ఆదివారం ఉదయం తీసుకువచ్చారు. తారకరత్నను కడసారి చూసేందుకు బంధువులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు, స్థానికులు పెద్దఎత్తున ఆయన ఇంటికి చేరుకున్నారు. దాంతో ఆయన నివాసం జన సంద్రమైంది.

# కార్పెట్‌పై నడుస్తూ... పడిపోయిన తమిళిసై

**మొదటి పేజీ తరువాయి..**

నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్కసారిగా కార్పెట్‌పై జారి పడిపోయారు. సుమారు 3500 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన




6 నుంచి 12వ తరగతి చదివే 5వేల మంది విద్యార్థులు తయారుచేసిన 150 మినీ హైబ్రిడ్ ఉపగ్రహాల (పైకో శాటిలైట్స్)ను ప్రయోగించారు. ఈ రాకెట్ ప్రయోగాన్ని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నే షనల్ ఫౌండేషన్, మార్టిన్ ఫౌండేషన్, స్పేస్ జోన్ ఇండియా సంయుక్తంగా చేపట్టాయి. తమిళనాడులోని మామల్లాపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్.. నడుస్తూ నడుస్తూ ఒక్కసారిగా కాలు జారి కిందపడిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆమెను పైకిలేపారు. అయితే గవర్నర్‌కు ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మామల్లాపురం సమీపంలోని పత్తిపురం గ్రామంలో జరిగిన మొదటి హైబ్రిడ్ రాకెట్ ప్రయోగ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ క్రమంలో తన కారు దిగి వెళ్తుండగా నడుస్తూ నడుస్తూనే ఒక్కసారిగా కాలు స్లిప్ అవడంతో కింద పడిపోయారు. అయితే తాను కిందపడిపోయినందున ఈ వార్త టీవీల్లో బ్రేకింగ్ న్యూస్, బిగ్ న్యూస్ అవుతుందని చమత్కరించారు. ఇక్కడ జరిగిన కార్యక్రమం గురించి పెద్దగా చర్చ జరుగుతుందో లేదోకానీ తాను కిందపడిపోవడం మాత్రం పెద్ద వార్తవుతుందంటూ సరదాగా పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం గవర్నర్ తమిళిసై అక్కడి నుంచి వెళ్లిపోయారు.

# ఘనంగా కొనసాగుతున్న 15వ ఎడిషన్ "ఎలక్రామ 2023"

ఢిల్లీ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు): ఇండియన్ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 18-22 వరకు జరుగుతున్న 15వ ఎడిషన్ ఎలక్రామ 2023 ఇండియా ఎక్స్పో మార్ట్, గ్రేటర్ నోయిడా నందు చాలా గొప్పగా కొనసాగుతుంది. కొవిడ్ మూలాన గడిచిన 03 సం.రాలుగా ఎటువంటి కార్యక్రమం జరగకపోవడంతో ఈ సంవత్సరం చాలా గొప్పగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ స్థాయిలోనే ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగంలో పెద్దదైన ఎగ్జిబిషన్ గా ఉండడం విశేషం. ఈ ఎగ్జిబిషన్ లో 1000కి పైగా ఎగ్జిబిటర్ లు వారి వారి వస్తువులను వాటి తయారీ విధానం లను ప్రదర్శించడం జరిగింది అలాగే ఈ కార్యక్రమానికి దాదాపుగా 05లక్షల పైచిలుకు కొనుగోలు దారులు, అమ్మకం దారులు హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్ లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, యూకే లాంటి 75 దేశాల నుండి కూడా హాజరయ్యారు. ఈ ఎగ్జిబిషన్ కు పవర్ మరియు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అన్ని విధాలా సహాయ సహకారాలు కూడా అందించారు.




# కంటోన్మెంట్‌కి ఉపఎన్నిక నిర్వహిస్తారా..?

**మొదటి పేజీ తరువాయి..**

పోటీ చేసిన సాయన్న ఓడిపోయారు. అనంతరం 1994లో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి తొలిసారిగా పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత 1999, 2004లో కూడా కంటోన్మెంట్ నుంచి సైకిల్ గుర్తుపై పోటీ చేసి హ్యాట్రిక్ విజయాలతో రికార్డు సృష్టించారు. 1999లో ఓడిపోయారు. అయితే 2014 ఎన్నికల్లో మళ్లీ టీడీపీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2016లో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచారు. ఇక్కడి నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఇదిలా ఉంటే..కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న ఆదివారం కన్నుమూయడంతో అక్కడ ఉప ఎన్నిక ఉంటుందని అంతా భావించారు. కానీ ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఉండవు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 151 ప్రకారం, ఎన్నికల సంఘం కంటోన్మెంట్‌కు ఉప ఎన్నిక నిర్వహించదు. ఈ చట్టం ప్రకారం జి. సాయన్నకు ఎమ్మెల్యేగా ఏడాది పదవీ కాలం లేదు కాబట్టి సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజక వర్గానికి ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం లేదు. సాయన్న ఎమ్మెల్యేగా పదవీకాలం కేవలం తొమ్మిది నెలలే మిగిలి ఉంది. సాధారణంగా, ఒక ఎమ్మెల్యే మరణించిన లేదా రాజీనామా చేసిన తర్వాత ఆరు నెలల్లోపు ఉప ఎన్నికలు నిర్వహిస్తారు. కానీ ఎమ్మెల్యే పదవీకాలం ఏడాది కంటే తక్కువ ఉంటే లేదా ఉప ఎన్నిక నిర్వహించే స్థితిలో EC లేనట్లయితే ఎన్నికల సంఘం ఉప ఎన్నిక నిర్వహించదు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని 151%ూ% ప్రకారం, సెక్షన్ 147, 149, 150 మరియు 151లో పేర్కొన్న ఖాళీల భర్తీకి కాల పరిమితి ఇలా చెబుతోంది. "సెక్షన్ 147, సెక్షన్ 149, సెక్షన్ 1151 మరియు సెక్షన్ 1151, ఏదైనా ఖాళీని భర్తీ చేయడానికి ఉప ఎన్నిక పేర్కొన్న విభాగాలు ఖాళీ ఏర్పడిన తేదీ నుండి ఆరు నెలల వ్యవధిలో నిర్వహించబడతాయి, అయితే ఈ విభాగంలో ఉన్న ఏదీ వర్తించదు (ఎ) ఖాళీకి సంబంధించి సభ్యుని యొక్క మిగిలిన పదవీకాలం ఒక సంవత్సరం కంటే తక్కువ లేదా (బి) ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి చెప్పిన వ్యవధిలో ఉప ఎన్నికలను నిర్వహించడం కష్టమని ధృవీకరిస్తుంది. BRS ప్రభుత్వ పదవీకాలం డిసెంబర్ 13తో ముగుస్తుంది. అంటే సాయన్న తన పదవీకాలంలో ఒక సంవత్సరం కూడా నిండదు కాబట్టి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎలాంటి ఉప ఎన్నికలు నిర్వహించదు. దీంతో అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఒకటి తగ్గనుంది.

# అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇస్తూనే ఉంటాం

**మొదటి పేజీ తరువాయి..**

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ చద్దా అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇచ్చే అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అదానీ గ్రూప్ షేర్లలో ఒడుదొడుకులను తాను పట్టించుకోనని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ముంబయిలోని అతిపెద్ద మురికివాడ అయిన ధారావి పునరుద్ధరణ ప్రాజెక్టును అదానీ గ్రూప్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. రూ.5 వేల కోట్లకు ఈ ప్రాజెక్టును అదానీ గ్రూప్ దక్కించుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం అదానీ గ్రూప్‌నకు బ్యాంక్ ఆఫ్ బరోడా రుణం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోందని చద్దా తెలిపారు. కొన్ని పరిమితులకు లోబడే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. హిండెన్ బర్గ్ షాక్‌తో ఇప్పటికే 500 మిలియన్ డాలర్ల రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అదానీ గ్రూప్ సిద్ధమైన వేళ చద్దా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రపంచ కుబేరుల్లో టాప్-3కి వేగంగా ఎదిగిన గౌతమ్ అదానీ సంపద భారీగా క్షీణించింది.

ఓ నెల క్రితం 120 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్న అదానీ సంపద విలువ ఇప్పుడు 50 బిలియన్ డాలర్ల దిగువకు (49.1 బిలియన్ డాలర్లు) చేరింది. దీంతో ఈ సూచీలో 25వ స్థానానికి చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 83.6 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు.

# ఉద్యోగుల యూ ట్యూబ్ ఛానళ్లపై నిషేధం

**మొదటి పేజీ తరువాయి..**

మూసేయాలని ఆదేశించింది. యూట్యూబ్ చానల్ నిర్వహణకు అనుమతి కోరుతూ అగ్నిమాపక సిబ్బంది చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు యూట్యూబ్ చానళ్లు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వడం సాధ్యం కాదని ఆ జీవోలో పేర్కొంది. ఉద్యోగులు ఎవరైనా యూట్యూబ్ ఛానల్స్ నిర్వహిస్తే అది ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని జీవోలో పేర్కొంది. ఉద్యోగులు ఎవరైనా ఇప్పటికే యూట్యూబ్ చానళ్లు నిర్వహిస్తూ ఉంటే వాటిని మూసేయాలని సూచించింది. ఈ మేరకు కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి యూట్యూబ్ ఛానల్ ను నిర్వహించ కూడదని ఆదేశాలు జారీ చేసింది. విధులు నిర్వహించే ఏ ఉద్యోగి కూడా యూట్యూబ్ ఛానల్‌ను నడపరాదని స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా అలాచేస్తే కేరళ ప్రభుత్వ ఉద్యోగుల నియమావళి 1960 ప్రకారం ఉల్లంఘనే అవుతుందని తేల్చి చెప్పింది. ఉద్యోగులు ఇంటర్నెట్, సోషల్ మీడియాను ఉపయోగించేందుకు మాత్రమే వారి వ్యక్తిగత స్వేచ్ఛ పరిమితమని, సబ్‌స్క్రైబర్లను కలిగి ఉండేందుకు, యూట్యూబ్ చానల్ ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందేందుకు దానిని ఉపయో గించకూడదని జీవోలో పేర్కొంది.

యూట్యూబ్ చానల్ నిర్వహణకు అనుమతి కోరుతూ అగ్నిమాపక సిబ్బంది చేసిన విజ్ఞప్తి నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు, ఇప్పటికే యూట్యూబ్ ఛానళ్లు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ చానళ్లను మూసివేయాలని ఆ జీవోలో కోరింది.

## కల్నల్ మాచర్ల బిక్షపతికి చత్రపతి శివాజీ సేవా పురస్కారం

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** ఛత్రపతి శివాజీ సేవా పురస్కారం 2023 ను జనగామకు చెందిన ప్రముఖ వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అందు



కున్నారు. భాగ్య నగర్ శివాజీ సేవా సమితి వెల్ఫేర్ సోసైటీ అద్వర్యంలో హైద్రాబాద్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపి.వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ అందుకున్నారు. ఈ సందర్భంగా కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ పురస్కారం అందజేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు

**హైదారాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** తెలంగాణలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నారు. ఒంటిపూట బడి సమయాల్లో అన్ని పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని విద్యాశాఖ ఆదేశించింది. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరుగుతాయి.మిగిలిన తరగతులకు ఏప్రిల్ 12 నుంచి జరుగుతాయి. ఏప్రిల్ 23 నుంచి జూన్ 11వ తేదీ వరకు పాఠశాలలకు ఈ ఏడాది వేసవి సెలవులను ఇవ్వనున్నారు.

## చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**చిగురుమామిడి ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** ఇందుర్తి లో చాడ శ్రీనివాస్ రెడ్డి ,జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి లు బైక్ ర్యాలీ ప్రారంభించారు.








ఛత్రపతి శివాజీ మహారాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నియోజవర్గ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్, అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఏ ఒక్క మతానికో, కులానికో,వర్గానికో పరిమితం కాదని శివాజీ మహారాజ్ అందరివాడని,శివాజీ మహారాజ్ నేటి తరానికి మార్గదర్శకుడని,ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు. యువకులకు తలపాగాలను ములుపాల దేవేందర్ అందజేశారు,

## బొల్లం అవినాష్ జన్మదినాన వృద్ధాశ్రమంలో అన్నదానం

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** వెల్దండ గ్రామానికి చెందిన బొల్లం అవినాష్ 26వ పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో స్నేహితులతో కలిసి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా



జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ సమాజంలో యువత సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ ఆదర్శంగా నిలిపిస్తున్నారని, జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఆకలితో అలమటించే వారికి ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవడం చాలా సంతోషమని అన్నారు. అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు నల్ల వినోద్, బింగి నరసింహులు, లకన్ సింగ్, అవినాష్ మిత్రులు ముఖేష్ రెడ్డి, మోహన్ భాష,, చిరంజీవి, రాజు,రాకేష్ రాజు,భాను ,శ్రీకాంత్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్, ఐ ఐ టి అకాడమిలో "అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవము" నీ పురస్కరించుకుని ఈ రోజు విద్యార్థులు తెలుగు వర్ణమాల లోని అక్షరాలు " అ ఆ " ఆకారం లో కూర్చొని వారు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని, వారికీ తెలుగు భాష పైన ఉన్న ప్రేమని చాటారు.

## రవాణా పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక తనిఖీ

- తనిఖీల్లో పట్టుబడితే భారీ జరిమానాలు...
- ఎంవీఐ సిరాజ్ ఉర్ రెహమాన్

**హుజురాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** రవాణా పన్ను వాణిజ్య వాహనాలకు సామర్థ్యం ఆధారంగా రవాణా పన్ను ఉంటుంది. రవాణా పన్ను విధిగా ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లించాలి. గడువులోగా చెల్లించకపోతే అనంతరం చెల్లించాల్సిన మొత్తం కంటే అదనంగా 50శాతం భారం పడుతుంది. రవాణా పన్ను చెల్లించని సమయంలో తనిఖీల్లో చిక్కితే వందశాతం జరిమానా విధించి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. హుజురాబాద్ వాహనముల తనిఖీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశంలో ఎంవీ సిరాజు ఉర్ రహమాన్ మాట్లాడుతూ, ఆటో రిక్షాలు,మోటార్ క్యాబ్ లు, వాణిజ్య ట్రాక్టర్ ట్రైలర్, మాక్సిక్యాబ్ లు, హార్వెస్టర్, లారీలు, విద్యాసంస్థలు నిబంధన



మేరకు అన్ని పత్రాలు ఉంటేనే రోడ్డుపై తిరగాలి. నిబంధనను అతిక్రమించి వాహన సామర్థ్య, వాహన బీమా, డ్రైవింగ్ లైసెన్స్ కాలుష్యం నియంత్రణ, పర్మిట్, రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలను నడుపుతే వాహనాలకు ప్రమాదం జరుగుతే నష్టం వాటిల్లుతుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఉప రవాణా కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి సిరాజ్ రెహమాన్ దాడులు నిర్వహించి సరియైన పత్రాన్ని లేకుండా తిరుగుతున్న వాహనాలు జరిమానా విధించి వాటిని సీజ్ చేశారు. వాహనదారులు క్రమం తప్పకుండా వాహనంలో పన్ను గడుపులోపు చెల్లించి, నిబంధనకు లోబడి అన్ని పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని. సరైన పత్రాలు లేకుండా రోడ్డుకెక్కిస్తే కఠిన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవా ణా సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ సర్వర్ పాషా కానిస్టేబుల్ కత్తులు నాగరాజు, హెూంగార్డ్ గుర్రం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పోలీసుల పాలన సాగుతోంది

- లాకప్డెత్ నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి..
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పాలన పారదర్శకంగా సాగుతుందని భావిస్తే అందుకు భిన్నంగా పోలీసుల అదుపులో పాలన సాగుతోందని, చట్టసభల్లో ప్రజా సమస్యల పై నిలదీస్తే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే మైక్ కట్ చేస్తున్నారాణి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల దగ్గరికి వెళ్దామంటే పోలీసుల అనుమతి నిరాకరిస్తున్నారని పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. ఆయన ఇంకా, మహబూబాబాద్ లో వైఎస్ఆర్టిపి అధినేత్రి షర్మిల హైకోర్టు నుండి అనుమతి పొందినా కూడా కేవలం స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మాట్లాడారనే నెపంతో అరెస్టు చేయడం దారుణం అన్నారు. పోలీసుల చర్యలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. నేర విచారణలో సాంకేతిక ఆధునిక విజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ మెదక్లు ఖదీర్ ఖాన్ పై థర్డ్ డిగ్రీ ఉపయోగించడం మానవ హక్కుల ఉల్లంఘన నే అన్నారు. ఖదీర్ ఖాన్ ను పోలీసులు అదుపులోకి తీసుకునేటప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడని, అతని మృతి అనంతరం పోస్టుమార్టం



రిపోర్టులో కిడ్నీలు దెబ్బతిన్నాయని స్పష్టంగా తేలిందని, కేవలం శాఖ పరమైన చర్యలే కాకుండా ఖదీర్ ఖాన్ మృతికి కారణమైన పోలీసులపై 302 ఐపిసి పార్ట్ 2 కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## కొడిమ్యాల అటవీ ప్రాంత పునరుద్ధరణ

- కొండగట్టు ఆలయం, భక్తులకు కనీస అవసరాల కల్పన అటవీ -అటవీ సంరక్షణ ప్రధాన అధికారి

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి గుడి, పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు సంకల్పించిన నేపథ్యంలో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం.డోబ్రియాల్ కొండగట్టు పరిసరాలలో పర్యటించారు. అటవీశాఖ, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సంయుక్తంగా ఈ కొడిమ్యాల అటవీ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నాయని, కొండగట్టు ఆలయానికిఆనుకొని ఉన్న విస్తారమైన కొడిమ్యాల అడవి అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ముందుగా అటవీ ప్రాంతం చుట్టూ అవసరం అయిన చోట రక్షణ కంచె ఏర్పాటు, సుమారు 5 కిలోమీటర్లు కాలినడక మార్గం (వాకింగ్ ట్రాక్) మట్టితో ఏర్పాటు చేయటం, వెయ్యి ఎకరాలలో ఔషధ, సుగంధ మొక్కల పెంపకం, అందుకోసం అవసరమైన తగిన నర్సరీ ల ఏర్పాటు, వాచ్ టవర్ నిర్మాణం, భక్తులు సేద తీరేందుకు వీలుగా గజేబో నిర్మాణం తొలి దశలో చేపట్టనున్నామని తెలిపారు. ఈ పర్యటనలో శరవణన్, ముఖ్య అటవీ సంరక్షణాధికారి, జగిత్యాల జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వరావు, రేంజ్ ఆఫీసర్



లత, మౌనిక, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, శ్రీ సాయిరాం, బీట్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

## సిరిపురం యాదయ్య వర్ధంతి

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** వద్ద పద్మశాలి యువజన సంఘం జనగామ జిల్లా నాయకులు పిట్టల సతీష్, యెనగందుల కృష్ణ ఆధ్వర్యంలో పద్మశాలి ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా జనగామ చౌరస్తాలో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో పద్మశాలి ముద్దుబిడ్డ అయినా సిరిపురం యాదయ్య ఆత్మ బలిదానంతో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అమరుల త్యాగ ఫలితంగానే అని తెలిపారు. జనగామ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి, భారత టి.సి సొసైటీ అధ్యక్షులు గుర్రం నాగరాజు, జనగామ ప్రధాన కార్యదర్శి అక్కలదేవి సింహాద్రి, జెఎసి చైర్మన్ మంగళంపల్లి రాజు, బచ్చన్నపేట ఉపసర్పంచ్ హరికృష్ణ,పద్మశాలి సంఘము నాయకులు బాలరాజు, ఉళ్ళెంగు నరసింహులు, జనగామ పోపా ఉపాధ్యక్షులు దోర్నాల కుమార్ పోపా సహాయ కార్యదర్శి నల్ల ఆంజనేయులు మహేశ్వరం శ్రీనివాస్ కాముని వేణుగోపాల్ బిట్ల



శంకర్ చింతకింది వేణుమాధవ్ బిర్రు శ్రీనివాస్ అంకం తిరుమలేష్ బింగి నరసింహులు పాల్గొన్నారు.



**చిల్పూర్ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** రాజవారం గ్రామంలో కన్నెబోయిన వేంకటయ్య మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ఒ% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. చిల్పూర్ మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఇల్లందుల సుదర్శన్, మండల నాయకులు రంగు రవి మరియు ఇతర నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మణి పూసలు

రైతే దేశ వెన్నముక
పండించునులె అన్నమిక
సమాజానికి ఆసరగ
సదా నిలుచు రైతే ఇక
అందమైనా మా పల్లె
ఆనందాల హరివిల్లె
ఆత్మీయ బంధాలతో
తులతూగేది మా పల్లె
అమ్మ ప్రేమయే అమృతం
నాన్న ప్రేమ అద్భుతం
వీరిద్దరి ప్రేమ మనకు
కలకాలమూ శాశ్వతం
మాతృభాష కమ్మనైంది
అమ్మ ఒడే నేర్పుతుంది
తీయనైన పలుకులతో
ఆనందం పంచుతుంది



భోగి మంటల వెలుగుతో
రంగురంగు ముగ్గులతో
కలిసిమెలిసి జరుపుతాము
సంక్రాంతిని సందడితో

**పల్ల సాహితి**
**9వ తరగతి**

## మండల శైవ క్షేత్రాల్లో జువాడి ప్రత్యేక పూజలు

**మల్లాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** మల్లాపూర్ మండలంలోని శైవ క్షేత్రలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు కోరుట్ల నియోజక వర్గం మల్లాపూర్ మండలంలోని పురాతన ప్రాశస్త్యం ఉన్న వేంపల్లి, కుస్తాపూర్ గ్రామాల్లోని శివాలయంలో జరిగిన జాతరలో పాల్గొని మూలవిరాట్ ఆయిన పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



శ్రీనివాసరెడ్డి మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతు శేఖర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ మండల పరిషత్ సభ్యులు మరి పెల్లిమల్లయ్య వివరావ్ పేట మాజీ సర్పంచ్ మిట్టపల్లి జలపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి రాజోజూ సదానంద చారి సుద్దపెల్లి మల్లయ్య వంశీ బోడ సాయికిరణ్ దొనపల్లి సురేష్ వంశీ కట్టే కార్తీక్ బాస మహేష్ పాల్గొన్నారు.



ప్రభుత్వ అధికారులని మోసం చేస్తూ ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ ని ఫోర్జరీ చేసిన వైష్ణవి హై స్కూల్ (శ్రీ చైతన్య) పైన కఠిన చర్యలు తీసుకొని లీగల్ గా కేసు నమోదు చేసి స్కూల్ ని సీజ్ చేయాలని కలెక్టర్ కు, డి ఇ ఓ కు వినతి పత్రం సమర్పించిన ఎన్ ఎస్ యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్.

## గల్ఫ్ లో మృతిచెందిన వ్యక్తి కుటుంభానికి ఆర్థిక సహాయం

**మల్లాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు):** కొత్త ధామ్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన సుంకే గణేష్ ఉపాధి నిమిత్తం కువైట్ లో పని చేస్తూ గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణాల వాళ్ళ మృతి చెందాడు. మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు రోషన్ మూడు



సంవత్సరాలు, రియన్ని (2 సంవత్సరాలు) ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడం తో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తక్షణ సహాయం కింద 10000 రూపాయలు పంపగా, ఈ సహాయాన్ని ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి బాధిత కుటుంబానికి అందచేశారు.

## ఎలక్ట్రికల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం


**కోరుట్ల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** పట్టణ ఎలక్ట్రికల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశంలో అద్యక్షుడు కముటాల రవీందర్ మాట్లడుతూ స్ధానిక యువతకి ఉపాధి కల్పించడం ,



వ్యాపార నియంత్రణ స్ధానిక వ్యాపారుల అభివృద్ధికి పాత్రుపడుతూ, వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారి అభిమానం చూరగోనాలని యూనియన్ ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎండి. హుస్సామ్, కోశాధికారి గుండేటి రాజేష్ షాప్స్ యజమానులు జనప్రియ ఎలక్ట్రికల్ , శ్రీ లక్ష్మీ ఎలక్ట్రికల్ , గంగా ఎలక్ట్రికల్ , శివ సాయి ఎలక్ట్రికల్ ,శివమణి ఎలక్ట్రికల్ , రియాజ్ ఎలక్ట్రికల్ , ఆల్ సయ్యద్ ఎలక్ట్రికల్, హుస్సాం ఎలక్ట్రికల్, శ్రీధర్ ఎలక్ట్రికల్, మహారాణి ఎలక్ట్రికల్ , రాందేవ్ ఎలక్ట్రికల్ , కేఎం ఎలక్ట్రికల్ కోరుట్లలో అన్ని ఎలక్ట్రికల్ షాపు యజమానులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల పెన్షన్ రద్దుకు పోరాడాలి!

చేతిలో అధికారం ఉందికదా అని రాజకీయ నేతలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేస్తున్నారు. తమకు అనుకూలంగా చట్టాలు చేయడంలో సిద్ధహస్తులుగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇందుకు అన్ని పార్టీలదీ ఒకే దారి. ప్రజలకు పనికివచ్చే పనుల్లో మాత్రం నిర్లక్ష్యం నిరంతరాయంగా ఉంటూనే ఉంది. ఎలాంటి బాధ్యత లేకున్నా ఎమ్మెల్యేలు, ఎంపిలు అయిన వారికి సకల సౌకర్యాలతో పాటు.. జీతాలు, భత్యాలు,పెన్షన్లు ఉన్నాయి. కానీ గొడ్డు చాకిరీ చేస్తున్న ఉద్యోగలకు పెన్షన్ మాత్రం ఎత్తేశారు. ఇదేమిటంటే.. ఖజానాపై భారం పడుతుందని రద్దు చేశామని చెప్పుకొచ్చారు. ఉద్యోగాలు చేసే ఉద్యోగులకు లేని పెన్షన్లు సౌకర్యాలు రాజకీయ పదవులు వెలగబెడుతున్న వారికి మాత్రం ఎందుకన్న దానికి సమాధానం లేదు. రాజకీయంగా వెనకేసు కుంటున్న వారు అన్ని రకాల విలాసాలు పొందుతున్నారు. ముందుగా వీరి భోగాలు, సౌకర్యాలు, జీతాలు, పెన్షన్లపై ప్రజలు యుద్ధం చేయాలి. వీరికి రాజకీయాల్లో ఇలాంటి సౌకర్యాలు లేకుండా చేయాలి. వీరు ప్రజాసేవ చేస్తామని చెప్పి పదవుల్లోకి వచ్చిన వారికి ఇలాంటి సౌకర్యాలు ఇవ్వాల్సిన అసవరం లేదు. ఇది కేవలం ఉద్యోగుల హక్కుగా చూడాలి. వారికి మాత్రమే పెన్షన్ హక్కుగా రావాలి. ప్రభుత్వ సేవలో నిమగ్నమైన ఉద్యోగికి వయసు మళ్ళిన తర్వాత ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎత్తి వేయడం ద్వారా మరణ శాసనం విధించారు. ఉద్యోగ విరమణ తరవాత మీ చావు మీరు చావండన్న రీతిలో ప్రభుత్వ నిర్ణయం ఉంది. బ్రిటిష్ కాలం నుండి 1950 వరకు పెన్షన్ ఇవ్వటం అనేది ప్రభుత్వాలు బాధ్యతగా చేస్తూ వున్నాయి. 1951లో పోరాటాల ఫలితంగా పెన్షన్ గ్యారెంటీ స్కీం ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వాలు నిర్ధారించిన కొంత మొత్తంలో పెన్షన్ ఇచ్చేవారు. 1982లో సుప్రీంకోర్టు 'పెన్షన్ భిక్ష కాదు. హక్కు. ఇది ఉద్యోగి సామాజిక భద్రత' అని తీర్పు ఇచ్చిన తర్వాత ట్రిబుల్ బెనిఫిట్ స్కీమ్ అమలులోకి వచ్చింది. అప్పటినుంచి నిరాఘాటంగా పెన్షన్ అమలవుతోంది. ఉద్యోగి చరమాంకంలో అత్యంత గౌరవప్రదమైన భృతిగా పెన్షన్ ఉపయోగపడుతుంది. జనవరి 2004 తర్వాత అపాయింట్ అయిన ఉద్యోగికి దీనిని తొలగించారు. పాలకుల దుర్బుద్ధికి ఇది పరాకాష్టగా చూడాలి. పెరుగుతున్న ధరలు, అవసరాల సమయం లో పెన్షన్ల లేకుండా చేయడం దొంగ దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. న్యూ పెన్షన్ స్కీం పేరుతో, గ్యారెంటీ లేని పెన్షన్, మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి తీసుకునే పెన్షన్‌గా మార్చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగి సామాజిక భద్రత కోసం ప్రభుత్వమే ఇవ్వాల్సిన పెన్షన్‌ని మార్కెట్ శక్తుల దయా దాక్షిణ్యాల మీదికి వదిలి పెట్టడం ద్వారా కేంద్రం నిరంకుశ విధానాలను అమలు చేస్తోంది. దీనిపై కనీసం చర్చ కూడా చేయడంలేదు. చట్టసభల్లో దీనిపై ఎలాంటి ప్రస్తావనా తీసుకుని రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బాధ్యత నుండి ఎందుకు తప్పుకుంటున్నాయన్నదానికి ఖచ్చితమైన సమాధానం లేదు. ఇది ఓ రకంగా సుప్రీం తీర్పును కాలరాయడం తప్ప మరోటి కాదు. ఉద్యోగులకు తొలగించిన పెన్షన్ రాజకీయ




నాయకులకు మాత్రం ఎందుకు ఇవ్వాలి. వారేమైనా పరీక్షలు పాసయ్యారా..? వారేమైనా ప్రభుత్వ ఉద్యోగులా అన్నది ఇప్పుడు చర్చించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హక్కులన్నిటిని ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకోవడంలో కార్పోరేట్ కుట్ర ఉంది. ఆర్థిక సంస్కరణల సమయంలో ప్రపంచ బ్యాంక్ విధించిన షరతలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. దానిలో భాగంగానే హక్కుగా ఉన్న పెన్షన్ని కాంట్రిబ్యూషన్ పెన్షన్‌గా మార్చింది. ప్రభుత్వం కార్పొరేట్లకు కావాల్సిన నిధులు సేకరించేందుకు చూపే శ్రద్ధ ఉద్యోగులపై మాత్రం చూపడం లేదు. అలాంటప్పుడు ముందుగా రాజకీయ నాయకుల పెన్షన్లను, జీతభత్యాలను రద్దు చేయాలి. ఇప్పటికే ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ నినాదంతో

సైనికులు పెన్షన్ కోసం పోరాడుతూనే ఉన్నారు. 2004 తర్వాత అపాయింట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానం వద్దు, పాత పెన్షన్ విధానమే కావాలనే డిమాండ్‌తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, పోరాటాలు చేస్తున్నారు. అయినా పాలకుల్లో చలనం కానరావడం లేదు. ఎల్ఐసి, పోస్టల్, రైల్వే...ఇలా అన్ని రంగాల వారు పెన్షన్ భిక్ష కాదు హక్కు అని పెద్ద ఎత్తున పెన్షన్ కోసం పోరాడుతున్నారు. ప్రతిదీ సరుకు చేస్తున్న ప్రభుత్వం పెన్షన్‌ని కూడా సరుకుగా మారుస్తున్నది. వ్యాపారధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రాజకీయ నాయకులకు ఇచ్చే జీతభత్యాలను కూడా మార్కెట్ వస్తువుగానే చూడాలి. వారికి కూడా పెన్షన్,భత్యాలు కట్ చేయాలి. 10శాతం కంట్రిబ్యూషన్‌తో పెన్షన్‌ని కొనుక్కోమని చెబుతున్నది. ప్రభుత్వం కడుతున్న 10శాతం కాంట్రిబ్యూషన్‌ని కట్టకుండా ఎగనామం పెడుతున్నది. ఇలా సమీకరించిన 20 శాతం ఫండ్లు ప్రభుత్వం తన ఖాతాలో ఏమైనా ఉంచుతుందా అంటే అదీ లేదు. షేర్ మార్కెట్లో కార్పొరేట్ శక్తులకు అందుబాటులో ఉంచుతుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకి ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తే ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న తీరు రాజకీయనాయకుల దుర్నీతికి నిదర్శనంగా చూడాలి. ఇక మన రాష్ట్ర ప్రభుత్వం అయితే 2100 సంవత్సరానికి పెన్షన్లు అత్యంత భారమైపోతాయని, ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం పెన్షన్‌కి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని వాదిస్తోంది. ఇదంతా బూటకం. ప్రజలను ఓటుబ్యాంకుగా మార్చి వారికి పందేరాలు చేస్తున్న పథకాలతోనే ఖజానా గుల్లవుతోంది. 2023-24 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ల కోసం 14 శాతం నిధులు మాత్రమే ఖర్చు చేస్తున్నామని చెప్పింది. పెన్షన్ వల్లే ఆర్థిక లోటు ఏర్పడుతుందని చెప్పేది నిజమా లేక 14 శాతం నిధులే ఖర్చు అని చెప్పేది నిజమా అన్నది కూడా చెప్పాలి. పెన్షన్ ప్రభుత్వానికి భారం కాదు. ఎందుకంటే వారు చేస్తున్న ఒక్కో ఖర్చుపై చర్చ చేయాలి. అధికారంలో ఉన్న పార్టీల నేతలు ఎంతగా ఖర్చు పెడుతున్నాయో ప్రజలకు వివరించాలి. నిజంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులలో ఉంటే గడచిన ఐదు సంవత్సరాలలో రూ.13 లక్షల కోట్లు కార్పొరేట్లకు ఎలా రాయితీలు ఇచ్చారో కూడా ప్రజలకు తెలియచేయాలి. 5జి స్పెక్ట్రమ్ పేరుతో రూ.2 లక్షల 75 వేల కోట్లు ఎలా సబ్సిడీ ఇచ్చారు? అదానీ ఆదాయం 750 శాతం, అంబానీ ఆదాయం 350 శాతం ఎలా పెరిగింది? నీరవ్ మోడీ లాంటి వారి అప్పులు ఎందుకు తిరిగి రాబట్టలేక పోయారు? ఈ డబ్బులన్నీ ప్రజల సంక్షేమం కోసం, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ కోసం కేటాయిస్తే పెన్షన్ భారం కాదని గుర్తించాలి.ఈ క్రమంలో ముందుగా రజాకయా నేతల జీతభత్యాలు,పెన్షన్లను రద్దు చేసేందుకు ప్రజలు పోరాడాలి. వారిని నిలదీసి ఖజానాపై భారం పడకుండా చూడాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## భాధ్యత



సీతారాంపల్లిలో రాజు, సరళ దంపతులు ఎంతో అన్యోన్యంగా, అందరికీ ఆదర్శంగా ఉండేవారు. వారికి ముగ్గురు సంతానం .మానస, మాధవి, చరణ్. రెండవ కూతురు మాధవి వికలాంగురాలు. అయినా బాధపడకుండా అంగ వికలాంగురాలు అన్న బాధ లేకుండా మాధవిని కూడా ఎంతో సంతోషంగా ఉండేలాగా చూసుకునేవాళ్ళు. ఎంతో సంతోషంగా సాగిపోతున్న వాళ్ళ జీవితంలోకి తాగుడు మహమ్మారి ప్రవేశించింది.

భార్యా పిల్లల్ని ఎంతో అపురూపంగా చూసుకుంటున్నటువంటి రాజు ఈ మహమ్మారికి బానిస అయిపోయాడు. దానితో ఇంట్లో ప్రతిరోజు గొడవలే. సంతోషంగా ఉన్న కుటుంబం కాస్త ఈ మహమ్మారి వలన కష్టాల్లో మునిగిపోయింది. అటువంటి సమయంలో పెద్దమ్మాయి మానసకు వివాహం చేశారు. కష్టాల్లో ఇదొక ఊరట లాగా అనిపించింది సరళకి. కానీ ఆ ఆనందం ఎంతో కాలం నిలవలేదు. రోజు రోజుకు రాజు తాగడం ఇంటికి వచ్చి గొడవలు చేయడము, భార్యను కొట్టడం ఇవన్నీ ఎక్కువ చేశాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక, ఇరుగుపొరుగు వాళ్ళ సూటిపోటి మాటలు భరించలేక కన్న బిడ్డల గురించి కూడా ఆలోచించకుండా సరళ ఆత్మహత్య ప్రయత్నం చేసింది.

సరళ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతుంది. దీంతో భయపడి పోయినటువంటి రాజు సరళకు తన వలనే ఇటువంటి పరిస్థితి వచ్చిందని భయపడి, తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. సరళ దంపతులు ఇద్దరూ మృత్యువాత పడ్డారు. దాంతో ఆ ఇద్దరు పిల్లలు అనాధల య్యారు. అంగవైకల్యం ఉన్న అక్కను చూసుకోవలసిన బాధ్యత తమ్ముడైనటువంటి చరణ్ మీద పడింది. అది చరణ యొక్క చదువుకు భవిష్యత్తుకు ఆటంకం. చరణ్ ఇంక తన చదువును పక్కనపెట్టి అక్క బాధ్యతను స్వీకరించి ఇల్లు గడవాలి కాబట్టి పనికి వెళ్లడం మొదలుపెట్టాడు. రోజంతా పనిచేయడం ఇంటికి వచ్చి అక్కను చూసుకోవడం చేస్తూ తన జీవితం గురించి ఆలోచించడం మానేశాడు.

ఈ విధంగా విధంగా రాజు తాగుడుకు బానిసవడం వలన క్షణికా వేశంలో తీసుకున్న నిర్ణయాల వలన ఎంతో చక్కగా సాగిపోతున్నటువంటి కుటుంబం అల్లకల్లోలం అయిపోయింది.

చిన్న వయసులోనే చరణ్ ఎంతో పెద్దవాడు లాగా మారి తన భవిష్యత్తును పణంగా పెట్టి కష్టపడవలసి వచ్చింది.

నీతి: మద్యపానం వద్దు.. బాధ్యతలే ముద్దు

– ఐరేని శైలజ
సంగారెడ్డి జిల్లా

## గణిత పరిభాషలో తమాషా కథ

మాది మధ్యతరగతి కుటుంబం..మా నాన్నగారి పేరు 10000000శ్వరరావు, మా అమ్మ పేరు ద్రౌ10, నా పేరు 100న రావు, మా ఆవిడ పేరు వమ్మ, మా అన్నయ్య పేరు1/2 విందు, వదిన పేరు 3వేణి, మా అక్కయ్య పేరు 6ద్రా, బావగారి పేరు100000ణ రావు, మా తమ్ముడు పేరు 7 కొండలు, మరదలు పేరు , క్షీ. మా చెల్లెమ్మ పేరు సం/, మా బావపేరు అరుణ కిరణం. మా నాన్నగారి1/4రంలు అంటే ప్రాణం, మా ఇంటిలో వండిన ప్రతి వంటకంలో ఉప్పు 1000డం అమ్మపనని

– ముద్దు తిరుపతి రావు, గణిత అవధాని
బూరగాం, శ్రీకాకుళం జిల్లా
9491326473

## పిల్లల కథలు రాయడంలో దిట్ట సంగన భట్ల

### అవార్డుల పంట పండిస్తున్న సంగన భట్ల చిన్న రామ కిష్టయ్యకు "తెలుగు వెలుగు" పురస్కారం

ప్రముఖ కవి, రచయిత, రంగస్థల నటులు, ఆకారవాణి గాయకులు, పలు అవార్డుల గ్రహీత సంగన భట్ల చిన్న రామ కిష్టయ్య బాల కథా సాహిత్య సంబంధిత తెలుగు వెలుగు పురస్కారంకు ఎంపికైనారు. వచ్చే నెల 12వ తేదీన తెలుగు వెలుగు బిరుదుతో చెన్నైలో ఉగాది పురస్కారంగా చిన్న రామ కిష్టయ్యను సన్మానించనున్నారు.

15-06-1950న ధర్మపురి క్షేత్రంలో సంగన భట్ల వంశంలో దామోదర, పాపయ్య దంపతులకు జన్మించిన రామ క్రిష్టయ్య... తెలుగు ఉపాధ్యా యునిగా పనిచేసి 2017 సంవత్సరంలో పదవీ విరమణ పొందగా, 2 శతకాలు, 3 బాలల కథా పుస్తకాలు ప్రచురించారు. మరో



2 ముద్రణలో ఉన్నాయి. మారిన కాలం" రేడియో నాటిక ఆకాశవాణి అదిలాబాద్ కేంద్రం ద్వారా 30 సంవత్సరాల క్రితం ప్రసారం కావడం జరిగింది. 1990 సంవత్సరం నుండి సాహిత్య రంగంలో అడుగు పెట్టారు. 2001సంవత్సరం నుండి పిల్లల కథలు వ్రాస్తున్నారు.

చందమామ, బాలమిత్ర కథలే స్ఫూర్తిగా ఇంతవరకు 700 వరకు పిల్లల కథలు వ్రాశారు. వాటిలో ఇప్పటి వరకు 500 పిల్లల కథలు, 30 ప్రసిద్ధ...చందమామ, బాలమిత్ర, బుజ్జాయి, ఈనాడు, బాలభారతం, సాక్షి, వెలుగు, తెలుగు విద్యార్థి , బాలబాట, నవ తెలంగాణ, మన తెలంగాణ, మొలక, ప్రజా మంటలు , విశాలాంధ్ర ,ప్రజాశక్తి ,వార్త, సూర్య , నేటి నిజం , సప్తగిరి, ఉదయం మెట్రో, ఆంధ్రజ్యోతి, మయూఖ, నమస్తే తెలంగాణ, స్ఫూర్తి, ఆటవిడుపు, చంద్రబాల, సహరి,నాని, హాస్యానందం, దిక్సూచి, స్రవంతి, చెకుముకి, దక్కన్ ల్యాండ్ మొదలగు పత్రికల్లో ప్రచురించ బడ్డాయి.

తెలంగాణ రాష్ట్రంలో 5వ తరగతి తెలుగు వాచకంలో ఇతర మాధ్యమాల వారికి పాఠ్యాంశంగా కనువిప్పు అనే కథను ఎంపిక చేశారు. మాస, వార, దిన పత్రికలలో ఇంకా ప్రచురింప బడుతూనే ఉన్నాయి. 1960- 90 సంవత్సరంలో ఆయన చే రచింపబడిన 6 తెలుగు సాహిత్య వ్యాసాలు స్రవంతి సాహిత్య మాస పత్రికలో అనేక కవితలు ఈనాడు దినపత్రికలో ప్రచురితమైనవి. కంది శంకరయ్య శంకరాభరణం గ్రూప్ లో వారు ఇచ్చిన సమస్యలకు పలు పర్య సమస్యా పూరణలు వివిధ ఛందస్సులలో గావించారు.

ఉపాధ్యాయునిగా పురస్కారం తో పాటు పలు అవార్డులు కవిగా, బాల సాహిత్య రచయితగా... రామకృష్ణ శతకము. నీతి శతకం మే 2012 పక్షి సాక్ష్యం, పిల్లల కథలు, అక్టోబర్, 2017లీ నృపాదీ శతకం, భక్తి శతకం ఏప్రిల్, 2018 బాలల నీతి కథలు, పిల్లల కథలు మే, 2019 19వ భాగం బాలల నీతి కథలు, పిల్లల కథలు. మే, 2019 (10వ భాగం) చేప నవ్వింది ( వివిధ పత్రికలలో ప్రచురించిన 10 బాలల కథలు), జనవరి 2022 ప్రచురితం అయ్యాయి. గతంలో పలు పురస్కారాలను పండించిన నేపథ్యం ఆయనకు ఉంది. రామ కిష్టయ్య, రంగినేని ట్రస్టు సిరిసిల్ల వారిచే 2018వ సంవత్స రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున బాల సాహిత్యంలో ప్రతిభా పురస్కారం, పెందోట జాతీయ బాల సాహిత్య పురస్కారం, శ్రీవాణి సాహిత్య పరిషత్, సిద్దిపేట -2019, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఉత్తమ ఉ జిల్లా కలెక్టర్ చే సత్కారం. డైరెట్టి రమణయ్య పాధ్యాయునిగా 2011లో ట్రస్టు జగిత్యాల వారిచే 1997 సంవత్సరంలో ఉత్తమ ఉ పాధ్యాయునిగా సత్కారం, ప్రపంచ తెలుగు మహాసభలు, 2017లో బాల సాహిత్య రచయిత గా ఇనాటి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు కల్వకుంట్ల కవితచే సత్కారం, లైన్స్ క్లబ్, ధర్మపురి వారిచే 2021లో బాలసాహిత్య రచయిత గా సత్కారం, కాళోజీ జయంతి సందర్భంగా తేది 09-00-21 నాడు జడ్పీ పాఠశాల, ధర్మపురి వారిచే బాల సాహితీ రచయితగా సత్కారం, ఫిబ్రవరి 2022 లో నారంశెట్టి బాల సాహిత్య పీఠం, పార్వతీపురం జిల్లా విజయ నగరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారిచే "బాలల నీతి కథలు "పుస్తక రచయితగా ప్రశంసా పత్రంతో పాటు సత్కారం, మార్చి 2022లో శ్రావణి సామాజిక సాహితీ సాంస్కృతిక సమాఖ్య జగిత్యాల వారిచే బాలసాహిత్యం లో విశిష్ట సేవలకు గాను శుభకృత్ ఉగాది ప్రతిభా పురస్కారం, శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం, ధర్మపురి వారిచే బాల సాహిత్య కృషికి గుర్తింపుగా ఏప్రిల్ 2022 ఉగాది పురస్కారం (తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ గారిచే ప్రధానం.) ఇంకా అనేక సత్కారాలు, పురస్కారాలు, ప్రశంసా పత్రాలు ఆయన సొంతం చేసుకున్నారు. చిన్న రామ కిష్టయ్య ను మరో పురస్కారం దక్కడం పట్ల పలువురు సాహితీవేత్తలు, కళాకారులు, హితులు, సన్నిహితులు అభినందించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## అమ్మ భాషకు ఆదరణ కరువైతే మనుగడే ప్రశ్నార్థకం


### నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ప్రతి మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. నీతి, నిజాయితీ, మంచి నడవడిక నేర్పేది మాతృభాష. తల్లి భాష లేనిదే మానవజాతికి వికాసం లేదు. అన్యభాషలు ఎన్ని నేర్చినప్పటికీ.. మాతృభాషలో ప్రవీణుడు కానివాడు... విజ్ఞాన సముపార్జన చేయలేడు. అలాంటి తల్లిభాష నేడు తల్లడిల్లుతోంది. జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలను నేర్చుకోకతప్పదు. ఇతర భాషలను నేర్చుకో వడంలో తప్పులేదు. కానీ వాటి ప్రభావం మాతృభాషపై పడ కుండా చూసుకోవాలి. మన మాతృభాషను రక్షించుకోవాలి.

అమ్మ భాషను రక్షించుకోవడానికి 1999లో 30వ యునెస్కో మహాసభ ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా వేల స్థానిక భాషలున్నా.. కొన్ని వందల భాషలకే విద్యా వ్యవస్థలో చోటు దక్కింది. ఈ రోజును ఎంచుకోవడానికి ప్రధాన కారణం బంగ్లాదేశ్. దేశ విభజన తర్వాత బంగ్లాదేశ్‌ను తూర్పు పాకిస్థాన్‌గా పిలిచేవారు. వారి మాతృభాష బెంగాలీ. కానీ, వారి భాషకు తగిన గుర్తింపు లేదు. అందుకే, తమ భాషకు గుర్తింపు ఇవ్వాలని అక్కడి ప్రజలు ఉద్యమించారు. ఆ ఉద్యమం 1952 నుంచి నాలుగేళ్లపాటు సాగింది. విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా దీనిలో పాల్గొన్నారు. ఉద్యమాన్ని అణచివేసేందుకు పాక్ ప్రభుత్వం.. మేధావుల్ని, అధ్యాపకులను జైళ్లలో వేసింది. ఫిబ్రవరి 21న పోలీసులతో కాల్పులు జరిపించింది.

మాతృభాష కోసం మొదలుపెట్టిన ఆ ఉద్యమంలో నెత్తురు ఏరులైపారింది. మాతృభాష పరిరక్షణ కోసం నలు గురు యువకులు అసువులు బాశారు. చివరికి దిగొచ్చిన పాక్ ప్రభుత్వం 1956లో బెంగాలీ, ఉర్దూ భాషలను అధికార భాషలు చేసింది. అయితే, 1953 నుంచే బంగ్లాదేశ్ ప్రజలు ఫిబ్రవరి 21ని మృతవీరుల దినోత్సవంగా జరుపుకొంటు న్నారు. ఆ దేశ అభ్యర్థన మేరకు యునెస్కో ఆ రోజునే మాతృ భాష దినోత్సవంగా జరిపేందుకు సిద్ధమైంది. ఈ ప్రతిపా దనకు భారత్, పాక్ సహా 28 దేశాలు మద్దతిచ్చా ఆ సంఘ టనను పురస్కరించుకుని యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటిం చింది.

నిజానికి భారతదేశంలో 22 భాషలు రాజ్యాంగబద్ధంగా మాతృభాషలుగా గుర్తించబడ్డాయి. అవి- హిందీ, సంస్కృతం, పంజాబీ, సంతాలి, డోగ్రీ, నేపాలీ, బోడో, మైథిలి, తమిళం, తెలుగు, మలయాళం, ఉర్దూ, ఒరియా, కొంకణి, కాశ్మీరీ, మణిపురి, కన్నడ, బెంగాలీ, సింధీ, గుజరాతీ మరియు మరాఠీ.వీటిలో




హిందీ, బెంగాలీ మరియు మరాఠీ భారత దేశంలో ఎక్కువగా మాట్లాడే భాషలు. అలాగే, భారతదేశంలో 99 కంటే ఎక్కువ షెడ్యూల్ చేయని భాషలు ఉన్నాయి. భాష.. కేవలం భావాలు వ్యక్తం చేయడానికి ఉపయోగపడే సాధనమే కాదు, ఒక జాతి ఉనికిని, సంస్కృతిని మొత్తంగా జీవన విధానాన్నే పరిచయం చేస్తుంది. సమాజం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అయితే.. భాషలు అంతరించిపోతున్నాయి. భాష అంతరించిదంటే.. ఆ భాష మాట్లాడే సమూహం అంతరించినట్లేనని భావించాలి. నిజమైన భావ ప్రేరేపణ, ప్రగతి, మాతృభాష వల్లనే వస్తుందని,.. స్వభాషలో విద్య ఉంటే, స్వరాజ్యం ఎప్పుడో వచ్చేదని' గాంధీజీ 1938లోనే చెప్పారు. మొదట నేర్చుకునే మాతృభాష ఎంత గట్టిగా నేర్చుకుంటే దాని ద్వారా ఇతర భాషల్ని అంత గట్టిగా నేర్చుకోగలరని.. మెకంజి, వాకర్ లాంటి భాషా శాస్త్రవేత్తలు చెప్పిన మాట.

అందుకే మాతృభాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి పరమావధి కావాలి. ఏ భాషలో విద్యాబోధన జరగదో ఆ భాష 40 సంవత్సరాల్లో నశించి పోతుందని యునెస్కో అధ్య యనం శాస్త్రీయంగా చాటింది. ఆర్థిక, సాంకేతికాభివృద్ధుల కారణంగా విదేశాల్లో అవకాశాలు పెరుగుతూ, విదేశాల్లోని అవసరాలు మన దగ్గరకు వస్తూ ప్రస్తుతం ప్రపంచమంతా వసుధ్కైక కుటుంబంలా తయారవుతూ, ఒకే భాషా, ఒకే సంస్కృతి అన్నట్టుగా మారుతోంది. ప్రపంచీకరణ వల్ల ప్రపంచం అంతా మనకు దగ్గరవుతోండగా, మన భాష మాత్రం మనకు దూరమవుతోంది. భాషాసంస్కృతులు ఒక దానితో ఒకటి ముడిపడి ఉంటాయి కాబట్టి మారుతోన్న మన సంస్కృతితో బాటుగా మన భాష కూడా మారుతోంది. ఒకప్పుడు భాషలో వచ్చే మార్పులకు కొన్ని తరాలు పడితే, ఈ ఆధునిక యుగంలో ఒక్క తరంలోనే ఎన్నో మార్పులను చూస్తున్నాం. అమ్మభాష అంటే అందరికీ ఇష్టమే! తెలుగు మాటలూ, పాటలూ కూడా మనకు మక్కువే! మరి ఎందుకని తెలుగు భాష మనుగడ గురించి కలవరపడుతున్నాం

'దేశ భాషలందు తెలుగు లెస్స' అని అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. తెలుగు భాషలోని మాధుర్యం, గొప్పతనం ఇక ఏ భాషలోనూ లేదని చాలా మంది కవులు చెప్పారు. నేటి ప్రపంచంలో దేశాల మధ్య, దేశ ప్రజల మధ్య సంబంధాలు ఎంతగానో పెరిగాయి. అనేక రకాలైన పనుల కోసం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్లడం సర్వ సాధారణమై పోయింది. అందువల్ల ఇంగ్లిష్ అంతర్జాతీయ భాషగా ఆమోదం పొందింది.

అయితే ఈ ఇంగ్లిష్ భాష నేర్చుకోవటం అన్నది అవసరం మాత్రమే, విజ్ఞానవంతులు అవ్వడానికి ఉపయోగపడాలే కానీ మోజు కాకూడదు. ఈ మోజులో పడి మన మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదు. ఎగతాళి చేయకూడదు. కాబట్టి సుసంపన్నమైన మన భాషా సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం, మన భాషను, సంస్కృతినీ కాపాడుకోవడం, భావి తరాలవారికి దీన్ని అందిస్తూ ఆ భాషా సౌందర్యసంపదను కాపాడటం అందరి కర్తవ్యం.

- తేజస్విని గునుగపాటి, హైదారాబాద్

## సేవారంగం నుంచి తప్పకుంటున్న ప్రభుత్వం

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని చూడాలి. ప్రజల కష్టాల్ని, భారాన్ని తగ్గించ డానికి ప్రభుత్వ ధనాన్ని వెచ్చించాలి. పన్నుల భారం నుండి, అధిక ధరల నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ప్రజలకి ప్రభుత్వానికి వారిధిగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన హక్కుల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రజల్లో ఏదైనా అంశం మీద అసంతృప్తి ఏర్పడితే దాన్ని చర్చల ద్వారా తగ్గించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చర్చించడం అన్న విధానాన్ని నిరంతరాయంగా ప్రజలముందుకు తీసుకుని రావాలి. ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

కార్పొరేట్లకు చేసే మేలు వల్ల సామాజిక బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం,



అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పుకోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థికమాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది.



# కవయిత్రి ఇందిరకు అశ్రునివాళి

### ఆమెతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న కవులు

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): తెలంగాణలోనే తొలి గజల్ కవయిత్రి బైరి ఇందిర (60)కు పలువురు నివాళి అర్పించారు. సాహితీవేత్తలు, కవులు ఆమెతో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. నిజాంపేటలోని ఇందిర నివాసంలో భౌతికకాయానికి తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఆనందాచారి, నాయకులు అనంతోజు మోహన్ కృష్ణ, సలీమ నివాళులర్పించారు. ఇందిర మరణం సాహితీ లోకానికి తీరనిలోటని వారు పేర్కొన్నారు. ఇందిర మృతికి సాహితీ ప్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి, అధ్యక్ష, కార్యదర్శులు కెంగార మోహన్, సత్యరంజన్, సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ సంతాపం తెలిపారు. ఇందిర కేన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లో ఆదివారం కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందుకు చెందిన బైరి ఇందిర తాను చూసిన అనుభవాలోనుంచి వచ్చిన ఉదంతాలకు అక్షర రూపమిచ్చి కథానికలుగా తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర తొలి గజల్ కవయిత్రిగా ఆమె పేరుపొందారు. 1962 డిసెంబర్ 19న బైరి రమణమ్మ, రామూర్తిలకు ఇందిర జన్మించారు. ఇల్లెందులోని జెడ్‌పిహెచ్‌ఎస్ సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ విరమణ చేశారు. ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రవృత్తిగా సాహిత్యాన్ని చివరి వరకూ సమాజహితానికి అందించారు. 1998లో 'వెన్నెల పలుకు' కవిత్వానికి ఆస్ట్రేలియా అంతర్జాతీయ అవార్డు లభించింది. 2016లో విజయవాడ మానస సాహిత్య అకాడమీ జాతీయ స్థాయి అవార్డు దక్కింది. 2009లో ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ రాష్ట్ర స్థాయి సాహిత్య అవార్డు, 2013లో కొత్తగూడెం 'వేగరు సాహిత్య అకాడమీ' నానో విభాగంలో అవార్డులు లభించాయి. 2016లో తొలి 'తెలంగాణ గజల్ కావ్యం' అచ్చయింది. ఇందిరకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె హిమజ కూడా గజల్ గాయని.

# బిఆర్ఎస్ పార్టీలో ఎలా చేరాలి

### మహారాష్ట్ర అభిమాని కవితకు ట్వీట్

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): బీఆర్ఎస్ పార్టీలో ఎలా చేరాలంటూ మహారాష్ట్రకు చెందిన సాగర్ ఎమ్మెల్సీ కవితను ట్విట్టర్ ద్వారా వివరాలు అడిగారు. అభిమాని చేసిన ట్వీట్‌కు ఆమె స్పందిస్తూ దేశవ్యాప్తంగా జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభలు, కార్యక్రమాల్లో పాల్గొని సీఎం కేసీఆర్‌కి మద్దతివ్వాలని సూచించారు. తెలంగాణ మాదిరిగా దేశంలో 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' ఏర్పడాలంటే కేసీఆర్ నాయకత్వం ఎంతో అవసరమంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రజానీకం సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ విధానాలకు ఆకర్షితులవుతున్నారనడానికి సాగర్ నిదర్శనం అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నాందేడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ మహారాష్ట్ర ప్రజానీకంపై గణనీయమైన ప్రభావం చూపిందని చెప్పుకొచ్చారు.

# అసదుద్దీన్ ఇంటిపై రాళ్లదాడి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(ప్రజామంటలు): ఢిల్లీలోని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఇంటిపై ఆదివారం అర్ధరాత్రి దుండగులు రాళ్ల దాడి చేశారు. రాళ్ల దాడితో ఒవైసీ ఇంటి కిటికీలు పగులగొట్టారు. ఈ ఘటనను ఢిల్లీ పోలీసులు ధృవీకరిం చారు. ఇంటిపై రాళ్ల దాడి జరిగిన తర్వాత అసదుద్దీన్ ఒవైసీ పోలీసులను సంప్రదించి ఘటనపై సమాచారం అందించారు. ఢిల్లీలోని తన నివాసంపై కొందరు గుర్తుతెలియని దుండగులు రాళ్లతో దాడి చేశారని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఈ సంఘటన సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో అశోక్ రోడ్ ప్రాంతంలో జరిగింది. సమాచారం అందుకున్న ఢిల్లీ అదనపు డీసీపీ నేతృత్వంలోని పోలీసుల బృందం ఒవైసీ ఇంటికి వెళ్లి సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించింది.

అయితే, ఎంపీ అసదుద్దీన్ ఇంటిపై రాళ్ల దాడి..ఇదే ఫస్ట్ టైమ్ కాదు. నాలుగోసారి. గతంలో మూడుసార్లు ఢిల్లీలోని ఎంపీ అసదుద్దీన్ ఇంటిపై అటాక్ చేశారు దుండగులు. అశోకా రోడ్డులోని అసదుద్దీన్ ఒవైసీ నివాసంపై గుర్తు తెలియని వ్యక్తులు అటాక్ చేశారు. దుండగుల రాళ్ల దాడిలో ఇంటి కిటికీలు ధ్వంసమయ్యాయి. రాజస్థాన్ పర్యటనలో ఉన్న తాను ఢిల్లీలోని తన నివాసానికి చేరుకునేసరికి కిటీకి అద్దాలు పగిలిపోయాయని..ఇంటి చుట్టూ రాళ్లు పడి ఉన్నాయని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో అసదుద్దీన్ ఫిర్యాదు చేశారు.

# ప్రమాదాలకు కేంద్రంగా రాజీవ్ రహదారి

### రోడ్డు వంకరలను మార్చడంలో నిర్లక్ష్యం

కరీంనగర్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): రాజీవ్ రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు మార్గంలో నిత్యం ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. ఈ రహదారిని సక్రమంగా మార్చాలని తెలంగాణ ఉద్యమ సమయంలో సిఎం కెసిఆర్, హరీష్ రావులు డిమాండ్ చేయడమే గాకుండా



ఆందోళనలు కూడా చేపట్టారు. అయినా అది సాకారం కాలేదు. ఇప్పటికీ దానిని పట్టించుకోవడం లేదు.

రాజీవ్ రహదారిపై 24 గంటలపాటు వాహనాల రద్దీ ఉంటుంది. ఇటువంటి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో రాజీవ్ రహదారికి రక్షణ చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వాహనదారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రమాద సంఘటన జరిగిన సమయాల్లో అధికారులు హడావుడి చేసి నియంత్రణ చర్యలు చేపడతామని చెప్పడం మినహా శాశ్వతంగా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడంతో ప్రమాదాలు పునరావృత మవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వరుస ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు గాలిలో కలుస్తున్నా రాజీవ్‌రహదారి నిర్వహణ సంస్థకాని, ఆర్అండ్‌బీ అధికారులు, పోలీసులు, ఇతర ఉన్నతాధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడం ఆందోళనను కలిగిస్తున్నది. రక్షణ చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇంకెందరి ప్రాణాలు బలితీసుకుంటారని ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని రాజీవ్‌రహదారి, ఇతర ప్రధాన రహదారులు, రోడ్లతోపాటు గ్రామీణ ప్రాంతాల రోడ్లను ఆనుకుని ఉన్న వ్యవసాయ బావులు, ఎస్సారెస్పీ కాలువలు ఎలాంటి రక్షణ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. సాగునీటి కాలువల వద్ద రక్షణ గోడలు, ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఆ 14 స్థానాల్లో పార్టీలకు గల్ఫ్ గండం

## కేసీఆర్ గల్ఫ్ కార్మికులపై వివక్షకు కవిత ఓటమి కారణమా?

## ఎనిమిదిన్నర ఏళ్ళయినా జాడలేని ఎన్నారై పాలసీ, గల్ఫ్ బోర్డు

2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లోక్ సభ స్థానాలలో టీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు ఓడిపోయిన విషయం తెలిసిందే. ఇక్కడ టీఆర్ఎస్ ఓటమికి గల్ఫ్ కార్మికుల ఓటు బ్యాంకు కూడా ఒక కారణం అని పార్టీ అంతర్గత విశ్లేషణలో తేలిన తర్వాత గల్ఫ్ కార్మికుల పట్ల కేసీఆర్ మరింత కోపం పెంచుకున్నట్లు తెలుస్తున్నది. నిజామాబాద్ లో తన కూతురు కవిత ఓటమికి గల్ఫ్ సమస్య ఒక ప్రధాన కారణం కావడాన్ని జీర్ణించుకోలేక మరింత మొండిగా వ్యవహరిస్తూ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇటీవలి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గల్ఫ్ వలస కార్మికులతో కేసీఆర్ కు 45 ఏళ్ళ క్రితం జరిగిన ఒక చేదు అనుభవం వారిపై పగబట్టేలా చేసిందని ఆయన సమకాలికులు భావిస్తున్నారు.

ఆరు అరబ్ గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, ఓమాన్, కువైట్, ఖతార్, బహరేన్ లలో ప్రస్తుతం 15 లక్షల మంది తెలంగాణ కార్మికులు నివసిస్తున్నారు. గత 20 ఏళ్లలో మరో 30 లక్షల మంది గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాల్లో స్థిరపడ్డారు. గల్ఫ్ ఆధారిత కుటుంబాల ఓటు బ్యాంకు ఒక కోటి వరకు ఉంటారు. పొట్ట చేతబట్టుకొని వలస వెళ్లిన అన్ని కులాలు, అన్ని మతాల పేద కార్మికులు ఇందులో ఉన్నారు. వీరి భార్యా పిల్లలు బంధువులు బీడీ కార్మికులుగా, వ్యవసాయ దారులుగా బలీయమైన శక్తిగా ఉన్నారు. గల్ఫ్ కార్మికులు ఓటు బ్యాంకుగా సమీకృతం కావడం తెలంగాణ రాజకీయాల్లో ఒక కొత్త కోణం.

### ప్రధాన పార్టీలకు గల్ఫ్ గండం

గల్ఫ్ కార్మికుల ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన అధికార బిఆర్ఎస్ గల్ఫ్ కుటుంబాలకు దూరమైంది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీలయిన కాంగ్రెస్, బిజెపి లు గల్ఫ్ సమస్యలపై ఉద్యమించడంలో విఫలమైనవి. శాసనసభ, శాసన మండలిలో ప్రతిపక్ష సభ్యులు మొక్కుబడిగా గల్ఫ్ సమస్యలను ప్రస్తావించి చేతులు దులుపుకుంటున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గల్ఫ్ వలసలపై నిర్లక్ష్యంగా ఉన్నది. గతంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ చెప్పుకోదగ్గ పనులేమీ చేయలేదు. రాహుల్ గాంధీ సందేశంతో ఇటీవల టిపిసిసి విడుదల చేసిన నాలుగు పేజీల చార్జిషీట్ కరపత్రంలో గల్ఫ్ కార్మికుల సమస్యలకు చోటు దక్కలేదు. మూడు ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి లకు ఉత్తర తెలంగాణలో గల్ఫ్ గండం పొంచి ఉన్నది. మూడు చిన్న పార్టీలు బీఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్, వైఎస్సార్, టిపి లు గల్ఫ్ సమస్యలను బలంగా లేవనెత్తుతూ ముందుకు వెళుతున్నాయి.

తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకంగా వ్యవహరించిన గల్ఫ్ ఎన్నారైలు, గత ఎనిమిదిన్నర ఏళ్లుగా హక్కుల సాధన ఉద్యమంలో ముందున్న గల్ఫ్ వలస కార్మిక నేతలు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నాయి. చిన్న పార్టీల కూటమి ప్రవాసుల రాజకీయ ప్రాధాన్యతను గుర్తించి పావులు కదుపుతున్నట్లు తెల్సింది. జీరో బడ్జెట్ పాలిటిక్స్ (ధన ప్రభావంలేని రాజకీయం) అనే నినాదంతో వీరు సమాయత్తమవుతున్నారు. మరో వైపు అర్థ బలం కలిగిన అమెరికన్, యూరోపియన్ ఎన్నారైలు ప్రధాన పార్టీల నుంచి ఎమ్మెల్యే టికెట్లను ఆశిస్తున్నారు.

### గల్ఫ్ ఉద్యమం.. రాజకీయ అడుగులు

అధికార, ప్రతిపక్షాలు గల్ఫ్ సమస్యలను పట్టించుకోవడం లేదని, పసుపు బోర్డు ఉద్యమం తరహాలో గల్ఫ్ బోర్డు, ఎన్నారై పాలసీ




సాధన పోరాటాన్ని ఉధృతం చేయాలని గల్ఫ్ కార్మిక సంఘాలు యోచిస్తున్నాయి. మీ జీవితంలో ప్రతిదీ రాజకీయమే నిర్ణయిస్తున్నప్పుడు, మీ భవిష్యత్తు రాజకీయాలు ఎలా ఉండాలో మీరే నిర్ణయించుకోండి అనే సూక్తి ప్రకారం తమ సమస్యల పరిష్కారం కోసం రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ఎత్తుగడగా ఉపయోగించుకోవాలని గల్ఫ్ కార్మిక ఉద్యమకారులు పావులు కదుపుతున్నారు. ఉత్తర తెలంగాణలో గల్ఫ్ కార్మికుల కుటుంబాలు, గల్ఫ్ నుంచి వాపస్ వచ్చినవారు ఓటు బ్యాంకు గా ఏర్పడి గెలుపు ఓటములను ప్రభావితం చేయగలిగిన నిర్మల్, ముధోల్, ఖానాపూర్ (ఎస్టీ), వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి (ఎస్సీ), బాల్కొండ, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి (ఎస్సీ), ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్ గా 14 అసెంబ్లీ నియోజకవర్గాలను పోలీస్ ఇంటలిజెన్సీ వర్గాలు గుర్తించాయి.

### దగాపడ్డ గల్ఫ్ అన్నలు


తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదం తో పాటు ప్రజల ఉపాధి వలసలకు, సంక్షేమానికి సంబంధించిన బొగ్గుబాయి, బొంబాయి, దుబాయి అనే నినాదం ముఖ్యమైనది. బొగ్గుబాయి అనగా స్వరాష్ట్రంలో వలసలకు సూచిక. లక్ష ఇరవై వేలున్న సింగరేణి కార్మికులు సగానికి తగ్గి పోయారు. బొంబాయి అనగా పక్క రాష్ట్రానికి వలసలకు సంకేతం. దుబాయి అనగా అంతర్జాతీయ వలసలకు ప్రతిబింబం. అంతర్గత వలసలు, అంతర్ రాష్ట్ర వలసలు, అంతర్జాతీయ వలసల గురించి తెలంగాణ ప్రభుత్వం ఏమీ చేయలేదని వలస కార్మికుల్లో అసంతృప్తి ఉన్నది. గల్ఫ్ సంక్షేమ బోర్డుతో కూడిన సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఏటా రూ.500 కోట్ల బడ్జెట్, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు సాయం, గల్ఫ్ కార్మికులకు ఆరోగ్య బీమా, జీవిత బీమా, పెన్షన్ వంటివి అపరిష్కృతంగా ఉన్నాయి. గత ఎనిమిదిన్నర ఏళ్లలో 1,700 మంది తెలంగాణ వాసులు గల్ఫ్ దేశాలలో ప్రాణాలు కోల్పోయినట్లు శంషాబాద్ ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ లోని శవపేటికల రిజిస్టర్ చెబుతున్నది.

### రాష్ట్ర ఖజానాకు రూ.15 వేల కోట్ల జమ

ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున ప్రతినెలా 1,500 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారు. ఈ విధంగా ఏడాదికి 18 వేల కోట్ల రూపాయల చొప్పున గత ఎనిమిదిన్నర ఏళ్లలో... ఒక లక్ష 53 వేల కోట్ల రూపాయలు తెలంగాణకు చేరి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడింది. తెలంగాణ ప్రవాసీ కుటుంబాలు ప్రతి నెల విదేశాల నుంచి పొందుతున్న ఈ డబ్బు వినియోగంలోకి వచ్చి కనీసం 10 శాతం స్థానిక పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గత ఎనిమిదిన్నర ఏళ్లలో 15 వేల 300 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

### దేశాభివృద్ధికి ఆర్థిక జవాన్లు గల్ఫ్ కార్మికులు

వారు పొట్టచేత పట్టుకొని సప్త సముద్రాలు, భారత సరిహద్దులు దాటి.. ఎడారి దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికులు. తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన సొమ్మును స్వదేశానికి విదేశీ మారక ద్రవ్యం రూపంలో పంపిస్తూ.. భారత ఆర్థిక వ్యవస్థకు ఆర్థిక జవాన్లుగా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో భాగస్వాములుగా తమ వంతు సేవ చేస్తున్నారు. దేశ సరిహద్దుల్లో పనిచేసే సైనికుల లాగా వీరు కూడా కుటుంబాలను వదిలి దూర తీరాలకు వెళ్లి మాతృభూమి రుణం తీర్చుకుంటున్నారు.



– మంద భీంరెడ్డి,
(గల్ఫ్ వలస వ్యవహారాల విశ్లేషకులు)
+91 98494 22622

# రైతులకు తడిసి మోపెడువుతున్న కూలీ రేట్లు

### ఇతర రాష్ట్రాల నుంచి కూలీల రాకతో పెరగిన ఖర్చు

### పెట్టుబడి పెరుగుతోందన్న ఆందోళనలో మిర్చి రైతు

ఖమ్మం,ఫిబ్రవరి20(ప్రజామంటలు): మిర్చి రైతులను కూలీల కొరత వేధిస్తోంది. ఓ వైపు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాక ఆందోళనలు చెందుతుంటే పంట ఏరడానికి కూలీల సమస్య తీవ్రంగా మారింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొన్ని రోజులుగా మిర్చీ కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో స్థానికంగా కూలీలు దొరుకకపోవడంతో రైతులు ప్రత్యా మ్నాయ మార్గాలు వెతుకుతున్నారు.

ఖర్చు భారమైనా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. వరంగల్, ఖమ్మం ఉమ్మడి రెండు జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు సుమారు 25 వేల మందికి పైగానే పని చేస్తున్నారు. ఈ ఏడాది మిర్చీ పైరుపై వైరస్‌ల ప్రభావం ఎక్కువగా ఉండడంతో నివారణకోసం రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారు. దాంతో సాగుకే ఖర్చు తడిసి మోపెడైంది. పంట బాగానే పండినా కూలీల కొరతతో సకాలంలో పంటను తీసుకోలేకపోతున్నారు. స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లకు చెందిన సుమారు వేల మంది కూలీలు మిర్చీ కోతలు చేపడుతున్నారు. తమ పంటను కోసి విక్రయిం చేందుకు తొందర



పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఖర్చు భారమైనా ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంటను పండించిన మిర్చీ రైతులకు స్థానికంగా కూలీలు దొరక్క పోవడంతో పొరుగు రాష్ట్రాలకు ప్రయాణమై వలస కూలీలను మిర్చీ కోతలకు తీసుకు రావడం వారికి అదనపు భారంగా మారింది. పంట పండించడానికి అప్పో సప్పో చేసి రైతులు పెట్టుబడులు పెట్టారు. కానీ చేతి కందిన పంటను కోయించడా నికి కూలీలు దొరక్క పోవడంతో నానా ఆగచాట్లు పడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి అన్నదాతలు వలస కూలీలపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో రైతులకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మిర్చి కోతలకోసం వచ్చే కూలీలు ఖమ్మం జిల్లాతోపాటుగా ఉమ్మడి వరంగల్, నల్లగొండ, గుంటూరు తదితర జిల్లాలకు కూడా వెళుంటారు. కాగా.. కొందరు రైతులు తమ పరిచయాల మేరకు నేరుగా ఆయా ప్రాంతాలకు వెళ్లి కూలీలతో మాట్లాడి తీసుకొస్తున్నారు. ముందుగా అక్కడకు వెళ్లి, అడ్వాన్సు చెల్లించిన వారం రోజుల తర్వాత కూలీలు చెప్పిన ప్రాంతానికి చేరుకుంటున్నారు. పొరుగు రాష్ట్రాల కూలీలను రప్పించడం రైతులకు భారంగా మారుతుంది. పంట చేతికందిన సమయంలో గ్రామాలలో కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పొరుగు రాష్ట్రాల కూలీలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

# సంధ్య కన్వెన్షన్ ఎండీ సంధ్య శ్రీధర్ అరెస్టు

హైదరాబాద్,ఫిబ్రవరి20(ప్రజామంటలు): సంధ్య కన్వెన్షన్ ఎండీ సంధ్య శ్రీధర్ అరెస్టు అయ్యారు. హైదరాబాద్ లో సంధ్య శ్రీధర్ ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ బంధువును మోసం చేసిన కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. రూ.2.5 కోట్లు మోసం చేసిన కేసులో సంధ్య శ్రీధర్ నిందితుడుగా ఉన్నారు. ఈనేపథ్యంలో.. సంధ్యాశ్రీధర్ రావు మాట్లాడుతూ.. 180 కోట్లు రుపాయలు నేనే చెల్లించానని పేర్కొన్నారు. న్యాయపోరాటం చేస్తానని అన్నారు. తన దగ్గర అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఆ డాక్యుమెంట్ల అన్నింటిని కోర్టులో ప్రొడ్యూస్ చేస్తానని పేర్కొన్నారు. న్యాయపరంగా పోరాడుతానని, అమితాబచ్చన్ బంధువులను మోసం చేశాననడం అవాస్తవమని అన్నారు. నేనెవర్నీ మోసం చేయలేదని సంధ్య కన్వెన్షన్ ఎండీ సంధ్యా శ్రీధర్ స్పష్టం చేశారు. అమితాబ్ బచ్చన్ బంధువులను మోసం చేసిన శ్రీధర్ మరోసారి పోలీసులకు చిక్కాడు. ట్రాక్టర్లు ఇస్తానని చెప్పి రూ. 250 కోట్లు మోసం చేశారంటూ అమితాబ్ బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శ్రీధర్ రావును ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ లో అదుపులో తీసుకున్నారు. అయితే శ్రీధర్ రావు గతంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. శ్రీధర్ రావు హైదరాబాద్‌తో పాటు ముంబైలో




పలువురు బిల్డర్లను మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా శ్రీధర్‌రావుపై గతంలో అసహజ లైంగిక వేధింపుల కేసు కూడా నమోదైంది. జిమ్ ట్రైనర్ అయిన తనపై శ్రీధర్ రావు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించారు. సనత్ నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గతేడాది గచ్చిబౌలిలో ఈవెంట్ మేనేజర్‌పై శ్రీధర్‌రావు విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చినట్లు ఆరోపణలు వచ్చాయి. కానీ కొన్ని కేసుల్లో అరెస్ట్ చేసిన పోలీసులు. శ్రీధర్ రావు బెయిల్ పై విడుదలయ్యారు.

సంధ్య కన్వెన్షన్ ఎండీ శ్రీధర్ రావును పోలీసులు నవంబర్ 10న రాయదుర్గం పోలీసులుఅదుపులోకి తీసుకున్నారు. శ్రీధర్ ఓ భవన నిర్మాణానికి సంబంధించి పలువురిని మోసం చేశాడని పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో శ్రీధర్‌పై రాయదుర్గం పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో హాజరయ్యారు. శ్రీధర్ రావు ఎన్ఆర్ఐ ముక్కామల అప్పారావు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ట్రస్ట్ సభ్యురాలు తులసిని మోసం చేశారనే ఆరోపణలు వచ్చాయి. 28 వేల ఎస్ ఎఫ్ టీ స్థలానికి రూ.15 కోట్లు అడ్వాన్స్ తీసుకుని తిరిగి ఇవ్వలేదని శ్రీధర్ రావుపై ఆరోపణలు ఉన్నాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఐసీఐసీఐ సమీపంలోని 12 ఎకరాల భూమికి సంబంధించి శ్రీధర్‌పై మరో వివాదం కూడా ఉంది. అయితే శ్రీధర్ తను ఎవరిని మోసం చేయలేదని పేర్కొనడం చర్చకు దారితీస్తోంది. తన దగ్గర డాక్యుమెంట్లు ఉన్నాయని చెప్పడం న్యాయ పరంగా పోరాడతానని శ్రీధర్ రావు చెప్పడంతో ఈకేసులో మరిన్ని రహస్యాలు బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. మరి అమితాబ్ బచ్చన్ బంధువులను మోసంపై శ్రీధర్ రావు ఎలాంటి సమాచారం ఇవ్వనున్నాడనే విషయం పై సర్వత్రా ఉల్కంఠ నెలకొంది.

# రుణయాప్ వేధింపులకు మరొకరు బలి

ఖమ్మం,ఫిబ్రవరి20(ప్రజామంటలు): పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఆన్?లైన్ రుణ యాప్ లు కొకొల్లలుగా వస్తున్నాయి. అమాయకులకు అప్పు ఇచ్చి లక్షల్లో దండుకుంటున్నాయి. అప్పు తీర్చినా కూడా వేధింపులు ఆపడం లేదు. ఇలా రుణ యాప్ వేధింపులు తాళలేక చాలా మంది ప్రాణాలు తీసుకున్నారు. తాజాగా ఖమ్మంలో ఓ యువకుడు ఆన్ లైన్ రుణ యాప్ వేధింపులకు బలయ్యాడు. పురుగు మందు తాగి బలన్మరణానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన అతన్ని ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. ఖమ్మం జిల్లా బాపూజీ తండాకు చెందిన భూక్యా భావ్‌సింగ్ కుమారుడు ఆకాశ్ ఖమ్మంలోని ఓ బంగారం షాపులో పనిచేస్తున్నాడు. ఓ ఆన్‌లైన్ యాప్ లో అతను రూ.6 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పును సకాలంలో చెల్లించడంతోపాటుగా అదనంగా రూ.54 వేలు చెల్లించాడు. అయినా ఆన్ లైన్ రుణ యాప్ వేధింపులు ఆగలేదు. అప్పు చెల్లించకుంటే నీ ఫొటో, మీ కుటుంబ సభ్యుల ఫొటోలు సోషల్ మీడియాలో పెడతామంటూ బెదిరించారు. వేధింపులు ఎక్కువవడంతో ఆకాశ్ ఈ నెల 9న తాను పనిచేసే షాపు వెనకనే పురుగు మందు తాగాడు. షాపు యాజమాన్యం గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రుణ యాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలి పోలీసులు సూచిస్తున్నారు. రుణ యాప్ లకు చాలా వాటికి ఆర్బీఐ అనుమతి లేదు. డిజిటల్ లెండింగ్‌పై ఆర్బీఐ వర్కింగ్ గ్రూప్ భారతీయ ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం దాదాపు 1,100 లెండింగ్ యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.

వాటిలో దాదాపు 600 చట్టవిరుద్ధమైనగా ఉన్నాయి. తిరుపతికి చెందిన ఓ వ్యక్తి లోన్ యాప్ ద్వారా రూ.3 వేల రుణం తీసుకున్నారు. ఛార్జీలు పోగా రూ.2,200 నగదు ఖాతాకు జమ చేశారు. వారంలోపు డబ్బు చెల్లించాలని చెప్పాడు. కానీ అతను డబ్బు చెల్లించకపోవడంతో.. వాళ్లే ఫోన్ చేసి మరో యాప్ ద్వారా ఇంకోసారి రుణం ఇచ్చి పాత బాకీ జమ చేయించుకున్నారు. ఇలా 19 యాప్‌ల ద్వారా 34 సార్లు రుణం ఇచ్చినట్లే ఇచ్చి చివరకు రూ.లక్షల్లో బాకీ ఉన్నట్లు చూపించారు. ఆ తర్వాత వేధింపులు మొదలు పెట్టారు.

# శివాజీ మహారాజ్ గొప్ప పోరాట యోధుడు..

**మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి**

**ఘనంగా శివాజీ 393వ జయంతి**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** సికింద్రాబాద్ శివాజీ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393 జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జామై ఉస్మానియా గాంధీ చౌరస్తా నుంచి వారసిగూడ లోని శివాజీ చౌక్ వరకు శోభా యాత్ర. బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్. బిజెపి నాయకురాలు బండ కార్తిక రెడ్డి ముఖ్యఅతిథిగా, కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ హరి, వీరన్న, సతీష్ గౌడ్, ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండ కార్తీకారెడ్డి మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ గొప్ప పోరాట యోధుడు..ఆయన స్ఫూర్తి ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు బీజేవైఎం నాయకులు లడ్డు, డివిజన్ అధ్యక్షులు హనుమంతు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ అధ్వర్యంలో
# చిదిరాల విష్ణుమూర్తి 12వ వర్ధంతి

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, బుర్రకథకుడు చిదిరాల విష్ణుమూర్తి 12 వ వర్ధంతి సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయం గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో ఘనంగా నిర్వహించారు. విష్ణుమూర్తి



చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి, చేనేత కార్మిక సంగం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి జనార్ధన్ మాట్లాడుతూ నాటి నిజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో లాఠీలు తూటాలకు ఉరిశిక్షకు భయపడని యోధుడు విష్ణుమూర్తి అని కొనియాడారు. పాతూరి సుగుణమ్మ, సొప్పరి సోమయ్య, ఆది సాయన్న, కెమిడి మల్లయ్య, నీల కనకయ్య, సుదర్శన్, బోగ ఉమేష్, చల్లోజు మల్లేశ్, సఖి నిర్మలమ్మ, సి.హెచ్. అరుణ పాల్గొన్నారు.

# కూస్తాపూర్‌లో అన్నదానం

**మల్లాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో రామలింగేశ్వర దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



దేవాలయ అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మి మహిపాల్ తో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో రవీందర్, మండల ప్రజా పరిషత్ అధికారి రాజా శ్రీనివాస్, మండల అధికారులు మండల రాజకీయ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మీ మహిపాల్ ఉప సర్పంచ్ దంతాల సాయిప్రసాద్ మరియు దేవాలయ అభివృద్ధి కమిటీ వి డి సి సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# బీఎస్పీ నూతన కమిటీ
# నాయకులకు ఘన సన్మానం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 21 (ప్రజామంటలు) :** ఇటీవలే ఎన్నికైన బహుజన సమాజ్ పార్టీ నూతన కమిటీ సభ్యులను గజ్జల సురేష్ ఆధ్వర్యంలో ములకనూరు ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానించారు. బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన



తాడూరి చిరంజీవి, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తాల్లపెల్లి పవన్ కుమార్ లను సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, నూతన కమిటీని అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని, బహుజన సంక్షేమం కోసం పోరాడాలన్నారు. అనంతరం చిరంజీవి, పవన్ లు మాట్లాడుతూ, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై పాటుపడుతూ, బీఎస్పీ పార్టీని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి బహుజన రాజ్యానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అందె సాల్మన్, తూముల స్వామి, ఏనుగుల గంగయ్య, మాట్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కోరారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలను వివరంగా విన్న జిల్లా కలెక్టర్ వారి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. జనగామ జిల్లా కురుమవాడకు చెందిన దడబోయిన లక్ష్మి తనకు ఎవరూ లేరని నిరుపేద ఒంటరి మహిళ అని అద్దె ఇంట్లో ఒకదాన్నే ఉంటున్నానని తనకు ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారు, పాలకుర్తి మండలం కు చెందిన భీష్మాచారి తనకు ట్రై మోటర్ సైకిల్ కావాలని ప్రభుత్వం నుండి ఇప్పించాలని, రఘునాథపల్లి మండలం బాంజీపేట గ్రామానికి చెందిన బిట్ల పాపయ్య భూ సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్నారు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ని వేడుకున్నారు, జనగామ మండలం మనుపహాడ్ కు చెందిన పత్తిపాక దినేష్ తనకు అంత్యోదయ కార్డు కావాలని నిరుపేద కుటుంబమని కార్డు ఉంటే కుటుంబానికి చేదోడుగా ఉంటుందని దరఖాస్తు చేసుకున్నారు, కొడకండ్ల మండలం ఏడు నూతల గ్రామానికి చెందిన ఎండి సర్వర్ తమ వారసత్వ పట్టా మార్పిడి మరియు అన్నదమ్ముల భూ సమస్య పరిష్కరించాలని. జనగామ కు చెందిన అభినవ్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా పాఠశాలలు నిర్వహించడం జరుగుతుందని అలాంటి వాటిని తక్షణమే రద్దుచేసి వాటిపై



చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రామిరెడ్డి, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి మన సూరి పాల్గొన్నారు.

# మా చేపల చెరువును మాకిప్పించండి

- **అదనపు కలెక్టర్ కు నామాపూర్ ముదిరాజుల వినతి**

**జగిత్యాల, ఫిబ్రవరి 20 ( ప్రజా మంటలు)** నామాపూర్ చేరువులో చేపలు పెంచుకొని జీవిస్తున్నామని, మా గ్రామ సర్పంచ్ చేపలను పట్టించి అమ్ముకొన్నాడని, హైకోర్టులో కేసు గెలిచినా తీర్పును పాటించడం లేదని చర్యలు తీసుకోవాలని మత్స్యకార ముదిరాజులు అదనపు కలెక్టరును కోరారు. నామాపూర్ చేరువును మత్స్యశాఖ ద్వారా లీజ్ కు తీసుకొని చేపలను పెంచుకుంటూ 30 కుటుంబాలు జీవిస్తున్నారని, గ్రామ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి మమ్ములను చేపలను పెట్టుకోకుండా అడ్డుకొని బెదిరించాడని వీరు అదనపు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. గత ఏడాది మే నెలలో సర్పంచ్ కొందరు చేపలను పట్టే వారితో చేపలను పట్టించి 15 లక్షలకు అమ్ముకొన్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పై హైకోర్టులో కేసు వేయగా గత డిసెంబర్ 13 న మాకు అనుకూలంగా తీర్పువచ్చిందన్నారు. అలాగే సర్పంచ్, గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు లేవని, కోర్టు తీర్పు అమలు కావడం లేదని సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజులు అదనపు కలెక్టరును కోరారు. చెరువుపై తిరిగి మాకు



ఉపాధిని కల్పించాలని మత్స్యకార ముదిరాజులు బొజ్జ శ్రీనివాస్, పులి నర్సయ్య, దండు రవి, నీలి శ్రీనివాస్, రవి, గంగాధర్, కొమురయ్యలు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ పట్టాలు
# పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి

- **బిజెపి మండల అధ్యక్షులు నలువాల తిరుపతి**

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** నర్సింగాపూర్ గ్రామ శివారు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 251 మరియు 437 లో అక్రమ పట్టాలు పొందిన వారివి రద్దు చేసి, గ్రామము లో గల పేద దళితుల మరియు బడుగుబలహీన వర్గ ప్రజలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు బిజెపి మండల అధ్యక్షులు నలువాల తిరుపతి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నలువాల తిరుపతి జగిత్యాల మండల నర్సింగాపూర్ గ్రామా శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 251 మరియు 437 లో దాదాపుగా 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు మా గ్రామ నివాసులు కానివారు అక్రమ పట్టాలు పొందరని అన్నారు. మా గ్రామములో భూమి లేని పేదలు మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలు మరియు దళితులు చాల వున్నారు. కానీ మా గ్రామములో నివాసము మరియు రేషన్ కార్డ్ మరియు ఆధార్ కార్డ్ లేని వారు మా నర్సింగాపూర్ గ్రామా శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 251 మరియు 437 లో దాదాపుగా 100 ఎకరాల ప్రభుత్వ భూమి సుమారు 50 కోట్ల విలువచేసే భూమిని అక్రమంగా పట్టాలు పొందిరని. ఈ అక్రమ పట్టాలు పొందిన వారు ఒక్కరు కూడా మా



గ్రామస్తులు కాదని, ఈ అక్రమ పట్టాలు పొందిన వారిపై సమగ్ర విచారణ చేసి అట్టి వాటిపై చర్యతీసుకొని అక్రమ పట్టాలు రద్దు చేయాలని, అక్రమ పట్టాలు ఇచ్చినటువంటి ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతానికి కృషి

- **మాజీ మంత్రి గుండె విజయరామరావు**

**వేలేరు ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా బీజేపీ కార్నర్ మీటింగ్స్ నిర్వహిస్తుందని మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామరావు అన్నారు. సోమవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, షోడాషపల్లి గ్రామాల్లో శక్తి కేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరించాడని ధ్వజమెత్తారు. మండలం లోని ఏ ఒక్క గ్రామంలో కూడా డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న, మండల పార్టీ అధ్యక్షులు కాట్రేవుల రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి వీరన్న, శక్తి కేంద్ర ఇంచార్జి, కోటి, భూత్ అధ్యక్షులు నవీన్, సోషల్ మీడియా అసెంబ్లీ కో కన్వీనర్ చొప్పరి రాజేష్,బీసీ విభాగం అధ్యక్షులు కీర్తి సురేష్, అందే



యాదగిరి, బీజేవైఎం నాయకులు వెంకటేష్, శ్రీకాంత్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాయుసేన మాజీ సైనికుడు రాజా నరసింహారావుకు శివాజీ పురస్కారం

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 20 ( ప్రజామంటలు) :** రంగారెడ్డి నగర్ కూడలిలో చత్రపతి శివాజీ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ శివాజీ సేవా సంస్థ అధ్యక్షుడు నందనం దివాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆజాద్ అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 75 మంది భారత రక్షణ దళాలకు చెందిన మాజీ సైనిక ఉద్యోగులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ మేరకు బన్సీలాల్ పేట డివిజన్ భోలకపూర్ నివాసి, భారతీయ వాయు సేన మాజీ సైనికుడు, ఎయిర్ వెటరన్ రాజా నరసింహారావు ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీలు జి. వివేక్, బూర నర్సయ్య గౌడ్,భాజపా నాయకులు ఎస్. మల్లారెడ్డి, ఆలే భాస్కర్, వడ్డేపల్లి రాజు, నందనం కృపాకర్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల్లో యువజన కాంగ్రెస్ కమిటీల నియామకం

**వీర్లగడ్డ తండా అధ్యక్షుడిగా బానోతు మహేందర్**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** మండలంలోని వీర్లగడ్డ తండా గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారగోని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామశాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా హన్మకొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్, హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజిరెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి ఆదరి రాజేందర్, ఎన్ఎస్ యుఐ నాయకులు మాడుగుల చింటూ హాజరైనారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా బానోతు మహేందర్ ను నియమించారు.

## యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్
# కన్వీనర్‌గా సబ్బని వెంకటస్వామి.

**హుజురాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గా సబ్బని వెంకటస్వామిని యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ కాల్వ సురేష్ లు నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజరాబాద్ నియోజకవర్గం లో సీనియారిటీ ఆధారంగా జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా నియమకమైన వెంకటస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జర్నలిస్టులందరినీ కలుపుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



# ఎస్సీ వర్గీకరణ కోసం
# బీజేపీతో తాడోపేడో తేల్చుకుందాం

**ఈ నెల 22 నుండి జరిగే పాద యాత్ర**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** ఎస్సీల వర్గీకరణ కోసం బీజేపీతో తాడో పేడో తేల్చుకోవటం కోసం మాదిగ, ఉప కులాలు ఏకం కావాలని మంద రాజు పిలుపునిచ్చారు. ఈ నెల 22 నుండి మొదలయ్యే పాద యాత్రలు



విజయవంతం చేయాలని కోరారు. సోమవారం ములుకనూర్లో ఎంఎస్పి జిల్లా నాయకులు మాట్ల వెంకట స్వామి మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 22 నుండి పాదయాత్రలతో అన్ని గ్రామాల్లో ఉన్న మాదిగలను ఏకం చేసి రాష్ట్ర రాజధాని హైదరాబాదును నలువైపులా దిగ్బంధం చేసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జన్ను దినేష్, గద్దల సుకుమార్, గంగరాపు శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనీస వేతనంవేతనాలకై
# 22న చేపట్టిన చలో హైదరాబాద్

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** తెలంగాణ మిత్రులను ప్రభుత్వం వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం నిర్ణయించాలని ఈనెల 22న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వాసు మిత్ర



యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగరి మంగ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఎండి నజియా బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కొంగరి మంగ మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణ పశు మిత్ర యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దూసరి శ్రావణి జిల్లా కోశాధికారి నీల సరళ జిల్లా కమిటీ సభ్యురాలు తోకల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఫ్లాట్స్,
## రెండు పడక గదులు కేటాయించాలని వినతిపత్రం

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు జాల రమేష్ ప్రధాన కార్యదర్శి ఎస్.బిక్షపతి, సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు అర్హత గలవారికి ఫ్లాట్స్ రెండు పడకల గదుల కేటాయించాలని వారు కోరారు.



## పాదయాత్ర బృందాన్ని
# బెషరతుగా చర్చలకు పిలవాలి

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12 నుండి 28 వరకు పాలకుర్తి నుండి పట్నం వరకు పాదయాత్ర చేస్తున్న బృందాన్ని హైదరాబాద్ చేరకముందే ప్రభుత్వం స్పందించి బెషారతుగా చర్చలకు పిలవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో



సిఐటియు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యూనియన్ జిల్లా నాయకులు కలెక్టర్ శివలింగయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్ రాపర్తి రాజు సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు బసవ రామచంద్రం గుర్రం లాజర్ ములుగు రామ నారాయణ ఏ వెంకటరెడ్డి కుంభం రాజు ఎన్ శ్యామ్ ఐలయ్య ప్రతాప్ రమణ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ ప్రారంభించిన మంజుల రెడ్డి

**హుస్నాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** హుస్నాబాద్ పట్టణంలో శివాజీ యువసేన యూత్ అధ్యక్షులు కురుమెల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ



చత్రపతి శివాజీ మహారాజ్ 393 వ జయంతి సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీని సామాజిక సేవకురాలు మంజులరెడ్డి ప్రారంభించారు. మంజుల రెడ్డి మాట్లాడుతూ, శివాజీ మహారాజ్... భారతదేశ చరిత్రలో పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడిన ఈ పేరు వింటే హిందూ మతం పులకించిపోతుందని అన్నారు.

# వైభవంగా శివరత్రి జాతర

**గొల్లపల్లి ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** లొత్తునూర్ గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ రాజరాజేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజున ఎడ్ల బండ్ల



పోటీలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగగా పోటీల్లో మొత్తం ఇరవై ఒక్క ఎడ్ల బండ్లు పాల్గొనగా మొదటి బహుమతి నెరేళ్ళ శేఖర్ గౌడ్ వేణుగుమాట్ల గ్రామం వారికి గౌడ సంగం పావుతులం బంగారం అందచేయగా,రెండవ బహుమతి పట్టిపాక రాజయ్య మల్లిడి గెలుపొందగా వారికి తాంద్ర ప్రశాంత్ ఎనిమిది తులాల వెండిని అందజేయగా మూడవ బహుమతి షేక్ బష్మీయా తీర్మాలపూర్ వవా రికి చిరుత ఉత్తరయ్య నాలుగు తులాల వెండిని దాతలు పోటీలో గెలుపొందిన వారికి అందజేశారు. భక్తులకు లక్కం వెంకటాచలం నిల్లమ్మ దంపతులు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మహేశ్వరి,ఎంపిటిసి సంతోషి,మాజీ సర్పంచ్ రత్నయ్య ,పుట్టపాక సత్యం, పొన్నం స్వామి,ఆర్.సత్యం, ఆకుల రాజు,లక్ష్మి కాంతం, తిరుపతి, సత్యం, చంద్రయ్య, సత్యం,తిరుపతి, శేఖర్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 17వ వార్డులో రోడ్ కు
# అడ్డంగా ఉన్న గోడను తొలిగించాలి

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** జనగామ పట్టణ మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో 17వ వార్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రహరీ గోడను తొలగించి రోడ్డును క్లియర్ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య కి డిప్యూటీ కలెక్టర్ ప్రఫుల్ దేశయ్ కి 17వ



వార్డు ప్రజలతో కలిసి గ్రీవెన్ సెల్ లో వినతి పత్రం సమర్పించారు. అనంతరం జక్కుల అనిత వేణుమాధవ్ మాట్లాడుతూ 17వ వార్డులో కమిటీ హాల్ నుంచి సంజయ్ నగర్ వెళ్లే దారిలో అడ్డంగా గోడను నిర్మిచి వార్డు ప్రజలు అటు ఇటు రాకపోకలు లేకుండా నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో కందుల రాం నర్సయ్య , కందికొండ చంద్రయ్య , ఏల సురేష్ కూరపాటి రాజ్ చంద్ర , ముగ్ధం గణేష్ , కందికొండ సత్తమ్మ కూరపాటి మాధవి , కెమిడి యశోద , ముగ్ధం రాజమని, పండుగ రమ , చంద్రకళ పాల్గొన్నారు.

# ఖదీర్ ఖాన్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- **టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం**

**ఎల్బీ నగర్ హైదరాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** మెదక్ పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురయి మరణించిన మహమ్మద్ ఖదీర్ ఖాన్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ప్రొ. కోదండరాం తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ జన సమితి జిల్లా పార్టి ప్రకటన విడుదల చేస్తూ.."దొంగతనం చేశాడనే అనుమానంతో కూలీ పని చేసుకొని జీవనం గడిపే ఖదీర్ ఖాన్ ను పోలీసులు అనాగరికమైన పద్ధతులతో విచారించడం అత్యంత సిగ్గుచేటుని, ఐదు రోజులు చిత్రహింసలకు గురిచేసి నేరాన్ని ఒప్పించే ప్రయత్నం చేయడం దారుణమనిఆయన



అన్నారు. అతను గత పది రోజుల నుండి పలు దవఖానలలో చికిత్సపొందుతూ మరణించడం యావత్తు తెలంగాణ సమాజాన్ని కలిచివేసింది. పోలీసుల విచారణ తీరును తెలంగాణ జన సమితి పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లి పోలీసింగ్ అమలవుతుందని గొప్పలు చెపుతున్న కేసీఆర్ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని, తెలంగాణలో పోలీసుల రాజ్యం నడుస్తుందా ? లేక ప్రజాస్వామ్యం నడుస్తుందా ? అనే అనుమానం కలుగుతుందాని, విచారణను తప్పుదోవ పట్టిస్తున్న మెదక్ డీఎస్పీని వెంటనే బదిలీ చేసి, సక్రమంగా విచారణ జరిగేలా ప్రభుత్వం చూడాలి" అని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్ కుమార్,ఎల్ బి నగర్ నియోజకవర్గము ఇన్చార్జి కె వి రంగారెడ్డి జిల్లా నాయకులు,మధుసూధన్ , రాములు, వెంకట్ రెడ్డి తదితరులు డిమాండ్ చేశారు.

# నేరాల నిరోధన, నేరాల చేధనే లక్ష్యంగా పని చేయాలి

- **రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.**
- **జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో డీఎస్పీలు, సి.ఐ లు ఎస్.ఐల తో పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు , ఎస్సీ, ఎస్టీ కేస్ లపై పురోగతి పై జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో, అధికారులతో చర్చించారు.. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ. ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు.

,సమావేశంలో డీఎస్పీ లు ప్రకాష్ , రవీంద్ర రెడ్డి, రవీంద్ర కుమార్, యస్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మరియు సి.ఐ లు



రాజశేఖర్ రాజు కిషోర్, రమణమూర్తి, లక్ష్మీనారాయణ, కోటేశ్వర్, డి సి ఆర్ బి, ఐటీ కోర్,ఇన్స్పెక్టర్ లు మల్లయ్య, సరిలాల్, ఎస్. ఐ లు డి సిఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో
# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

- **ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**హుస్నాబాద్ 20 ఫిబ్రవరి (ప్రజా మంటలు) :** హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సాగు నీటిపారుదల , అధికారులు,ప్రజాప్రతినిధులతో నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా 1 లక్ష 6 వేల ఎకరాలకు సాగునీరు అందనుందాని, హుస్నాబాద్ నియోజకవర్గంలో 1 లక్ష 14 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుందని, అవసరం ఉన్నచోట లిఫ్ట్ ల నిర్మాణం,కాలువల మరమ్మత్తులకు చేపడతామని ఆయన తెలిపారు. ఒక ఎకరం పంట ఎండకుండా చూస్తామని, హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తామని, చిగురుమామిడి, సైదాపూర్ రైతులకు సాగునీరు అందించేందుకు కాలువ మరమ్మత్తు పనులు కూడా చేయించినట్లు, తెలిపారు. ఈ ఈ రాములు మాట్లాడుతూ, గౌరవెల్లి డిస్ట్రిబ్యూటర్ కాలువల నిర్మాణానికి 200కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు. సమావేశంలో ఎస్ ఈ సుమతి దేవి, రమేష్, నారాయణ,



అధికారులు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఏసీపీ

**జనగామ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):** సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను జనగామ జిల్లా చైర్మన్ డాక్టర్ బానోత్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, ఏసీపీ కే దేవేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి న్యాయ సహాయం కావాలన్న తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఏసీపీ కే. దేవేందర్ మాట్లాడుతూ పోలీసులతో పాటు సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు ముందుండి చట్టాల పైన, రాజ్యాంగం పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ తాము ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా చైర్మన్ ఎండీ. నజిముద్దీన్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డా.హన్మ గౌడ్, తెలంగాణ స్టేట్ డైరెక్టర్ ఎం. నారాయణ, నిజాంబాద్ జిల్లా డైరెక్టర్ పి. ప్రసాద్, నిజామాబాద్ జిల్లా ఉమెన్స్ వింగ్ చైర్మన్ వీణ రాణి, జనగామ జిల్లా చైర్మన్ డా "బి అరుణ్ కుమార్,వైస్ చైర్మన్ డా ఆర్.తిరుపతి, డైరెక్టర్ డా ఎ.శ్రీనివాస్,



కన్స్యూమర్ రైట్స్ సెల్ జిల్లా చైర్మన్ డా. బి. రాజు, జనగామ జిల్లా ఉమెన్స్ వింగ్ చైర్పర్సన్ డి. నవ్య శ్రీ, జనగామ జిల్లా ఆర్ టి ఐ సెల్ చైర్మన్ బి. ఉమాపతి, బి.సి సెల్ జనగామ కాన్స్టెన్సీ ఎం. సురేష్ , పాలకుర్తి నియోజకవర్గ చైర్మన్ ఎన్ . భీమా పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల
# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఖిల గడ్డ వారి ఆధ్వర్యంలో 2023 సంవత్సర క్యాలండర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల 13 వేల మంది ఆడబిడ్డలకు షాధి ముభారక్ చెక్కులు అందజేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, ఆర్ ఎల్ సి సయిూద్ హమీద్,ప్రిన్సిపల్ రాజేందర్,కౌన్సిలర్ క్యాదాసు నవీన్,కో ఆప్షన్ శ్రీనివాస్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి,సర్పంచ్ వెంకటేష్, నాయకులు రంగు హేష్,కుడుకాల లక్ష్మన్,బెజ్జంకి లక్ష్మన్,హరీష్,మోహన్ రెడ్డి,వార్డెన్ ముఖీం, డి ఇఓ నాజీం,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

**-జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్...**

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు)** కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరైన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ప్రజావాణిలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ వినతి పత్రాన్ని సమర్పించారు.



మేడిపల్లి మండల కేంద్రం నుంచి గోవిందారము వరకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో సిఆర్ఎఫ్. ద్వారా 20కోట్లతో రూపాయలు మంజూరు అయ్యాయని, డబుల్ రోడ్ల నిర్మించిడ కోసం నిధులు మంజూరై సంవత్సరం గడుస్తున్న కాంట్రాక్టర్ కూడా అగ్రిమెంట్ కూడా అయి కూడా అపనులు ప్రారంభించలేదని వీరు ఆరోపించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు క్యాతం దశరథ్ రెడ్డి, ముంజ శ్రీనివాస్, తాటి జగన్ రెడ్డి మకిలి ఇజ్రాయిల్, తిరుపతి, ఆముద రాజు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణంలోని వాణీనగర్ ధర్మశాల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమావతి అమావాస్య సందర్భంగా మహిళల ప్రత్యేక పూజలు., సోమావతి వ్రతాలు.,

## రైతు ఉత్పత్తి దారుల సంస్థ
# ఏర్పాటుపై అవాహన సదస్సు

**చొప్పదండి ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో, రైతులతో రైతు ఉత్పత్తిదారుల సంస్థ



ఏర్పాటు పై అవగహహన సమావేశం జరిగింది. సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యకులు చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గోని, మాట్లాడుతూ రైతులకు మొక్కజొన్న,ఇండస్ట్రీ మంజూరు అయిందని రైతులు దీనిని ఉపయోగించుకోవాలని మరియు రైతులు ఒకే రకమైన మూస పద్ధతిలో పంటలు వేయద్దని ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్యాక్స్ సి ఇ ఒ తిరుపతి రెడ్డి, వ్యవసాయ అధికారి వంశి, కొలిమికుంట ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ సత్తు తిరుపతి,పాక్స్ డైరెక్టర్ భూపాలపట్నం మల్లయ్య, సి ఎస్ ఏ యాదవ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో బండి సంజయ్ పర్యటన

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని దళిత మోర్చా మండల అధ్యక్షుడు గాజుల ఐలయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగ బిజేపి రాస్ట్ర అధ్యక్షులు బండి సంజయ్,



వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొన్నారు. మండలంలోని విరణారాయణపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోయిన ఏ బి వి పి విద్యార్రి వరప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పిన భారతీయ జనతా పార్టీ రాష్ట అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ శ్రీ, బండి సంజయ్ కుమార్ వారితోపాటు జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి, హుస్నాబాద్ కంటేస్టేడ్ ఎంఎల్ ఏ చాడ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రోగ్రాం ప్రారంభించిన మేకల స్వప్న, బూర్గుల రామారావు

**ఎల్కాతుర్తి ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** ఎల్కాతుర్తి మండలంలోని ఆరేపల్లి గ్రామంలో కంటి వెలుగు ప్రోగ్రాంను ఆరేపల్లి సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీపీ మేకల స్వప్నలు ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో సునీత వైద్య ఆరోగ్య అధికారి కంటి వెలుగు ఇన్చార్జ్ డాక్టర్ చుక్కయ్య, డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ వర్ష, డాక్టర్ శ్వేత, డీఈవో సాహిద్, సురేష్, రమేష్, ఏఎన్ఎం పరిమళ శైలజ, ఆశ వర్కర్ కవిత, సుభద్ర, బావని, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుబ్బ రాజన్న రథయాత్ర

**సారంగాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని




విశేష కార్యక్రమాలు నిర్వహించగా సోమవారం గ్రామంలో రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా రథాన్ని అలంకరించి శివపార్వతుల ఉత్సవమూర్తులను రథం పై ఉంచి గ్రామంలో శోభ యాత్రగా భక్తులకు దర్శింపజేశారు. మండలము నుండే కాక జిల్లాలోని పలు మండలాల నుండి భక్తులు విశేష సంఖ్య లో రథయాత్ర లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రథయాత్రతో ఎక్కడ చూసినా భక్తుల కోలా హలంతో రథయాత్ర కొనసాగింది. శివనామ స్మరణతో గ్రామమంతా మార్మోగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వహకులు ఏర్పాట్లు చేశారు.

## ఒకే ఫ్రేములో సంజయ్ లీలా బన్సాలీ, రాజమౌళి

### ముంబైలో నెట్‌ఫ్లిక్స్ వేడుకల్లో ఇద్దరూ సందడి



ఇండియన్స్ సినిమాను ఎంతగా అభిమానిస్తారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పలు భాషల్లో ప్రతి సంవత్సరం వేలాది సినిమాలు రూపొందుతూనే ఉన్నాయి. ఎన్నో గొప్ప సినిమాలను ఇండియన్ ప్రేక్షకులకు అందించిన దర్శకులను ప్రేక్షకులు ఎప్పటికి మర్చిపోరు. ఇండియన్ సినీ చరిత్ర ఎప్పటికి గుర్తుంచుకునే దర్శకులు ఇద్దరు ఉన్నారు. ఆ ఇద్దరు టాలీవుడ్ జక్కన్న రాజమౌళి కాగా.. బాలీవుడ్ లో ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించిన సంజయ్ లీలా బన్సాలీ. వీరిద్దరూ కూడా ఇండియన్ సినిమా బతికి ఉన్నంత కాలం నిలిచి పోతారు అనడంలో సందేహం లేదు. బాహుబలి మరియు ఆర్ఆర్ఆర్ సినిమాలతో ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లిన ఘనత రాజమౌళి కి దక్కింది. ఇక పద్మావత్.. రామ్ లీలా.. బాజీరావ్ మస్తానీ.. గంగూ భాయ్ వంటి విభిన్నమైన చారిత్రాత్మక సినిమాలను ప్రేక్షకులకు అందించి భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాలు ప్రపంచానికి చాటిన దర్శకుడు సంజయ్ లీలా బన్సాలీ. వీరిద్దరు ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పేనక్కర్లేదు. తాజాగా ముంబై లో నెట్ ఫ్లిక్స్ ఇండియా వారు నిర్వహించిన భారీ ఈవెంట్ లో ఎంతో మంది బాలీవుడ్ ప్రముఖులు మరియు సౌత్ ఇండియన్ స్టార్స్ పాల్గొన్నారు.ఆ సందర్భంగా వీరిద్దరూ ఇలా కలిసి సందడి చేశారు. ఈ ఇద్దరు దర్శకులను ఇలా చూస్తూ ఉంటే ఇండియన్ సినిమా ప్రేమికులకు కన్నుల పండుగ అనడంలో సందేహం లేదు.



## నాసా పరీక్షలో గ్లోబల్ మొదటి ర్యాంక్ సాధించిన బ్రిలియంట్ విద్యార్థి శ్రీహన్ రెడ్డి

**మెట్ పల్లి ఫిబ్రవరి 20 (ప్రజామంటలు) :** మెట్ పల్లి పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న ఎద్మల శ్రీహన్ రెడ్డి మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన ఎద్మల లక్ష్మీ- సునీల్ కుమార్ దంపతుల కుమారుడు నాసా ( నేషనల్ ఎరోనాటికల్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ) పరీక్షలో రాష్ట్ర మరియు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాడు. నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రెయిటెస్ట్ మైండ్స్ ఆఫ్ వరల్డ్ ఐదో స్థాయి పరీక్షలో గ్లోబల్ మొదటి ర్యాంక్ సాధించి అమెరికాలోని నాసా కేంద్రాన్ని సందర్శించేందుకు అర్హత పొందాడు. బ్రిలియంట్ పాఠశాల చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి శ్రీహన్ రెడ్డికి నాసా ర్యాంక్ రావడం చాలా సంతోషంగా ఉందని, శ్రీహన్ రెడ్డి జీవితంలో ఇంకా ఎంతో విజయాలు సాధించాలని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకెళ్ళ ఇందిరా, డైరెక్టర్ జె. వి. డి ప్రసాద్ రావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్ లు విద్యార్థి శ్రీహన్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆకెళ్ళ ఇందిరా డైరెక్టర్ జె.వి.డి ప్రసాద్ రావు,ప్రిన్సిపాల్ ప్రశాంత్,పాఠశాల సిబ్బంది



విజయ,తిరుపతి,సంజీవ్,స్వర్ణ, అమ్రీన్, నవీన్,రమేష్,ప్రవీణ్, అంబరీష్ మరియు విద్యార్థి తల్లితండ్రులు లక్ష్మి, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

◆ **అదనపు కలెక్టర్లు బిఎస్ లతా, మంద మకరంద**

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజా మంటలు) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత మరియు మంద మకరందలు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 34. ఫిర్యాదులు, వినతులు వచ్చాయి.



కార్యక్రమంలో ఆర్డీవోలు మాధురి .వినోద్ కుమార్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు

## ప్రముఖ రచయిత్రి బైరి ఇందిర మరణం సాహితీ లోకానికి తీరని లోటు

**జనగామ ఫిబ్రవరి 20 ( ప్రజామంటలు) :** మహిళా గజల్ రచయితల్లో గజల్స్ సంకలనాలను విడుదల చేసి తొలి రచయిత్రిగా చరిత్ర సృష్టించిన బైరి ఇందిర మరణం సాహితీ ప్రపంచానికి తీరని లోటని పలువురు కవులు పేర్కొన్నారు. జనగామలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో కవులు, కళాకారుల ఐక్యవేదిక, జనగామ రచయితల సంఘం (జరసం) సంయుక్త అధ్వర్యంలో ప్రముఖ గజల్స్ రచయిత్రి బైరీ ఇందిర మృతి పట్ల కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. గజల్ భారతం, మన కవులు, తెలంగాణ గజల్ కావ్యం, సవ్వడి వంటి గజల్స్ సంకలనాలతో ఇందిరకు మంచి పేరు గుర్తింపు వచ్చిందని అంటూ పేర్కొంటూ కళా,సాహితీ రంగాలకు తీరని లోటని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ, జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, తెలంగాణ సాహితీ సాంబరాజు యాదగిరి, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి,నక్క సురేష్, రంగరాజు ప్రసాద్, చిలుమోజు సాయికిరణ్,గూటం రమేష్,



చాపల మహేందర్,బుదారపు లావణ్య,ఎస్. వీరన్న,గురుగుల శ్రీనివాస్, బిర్రు ఉప్పలయ్య,మురారి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామంతో మృణాల్ ఠాగూర్‌కు మంచిపేరు

### గన్ పట్టుకుని ట్రెండీ లుక్‌లో దర్శనం

మృణాల్ ఠాగూర్ సీతారామం సినిమాతో ఒక్కసారిగా అందరి కలల రాణిగా మారిపోయింది. ఇక ఈ బ్యూటీ యాక్టింగ్ కు యూత్ ఫ్యామిలీ ఆడియన్స్ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యారు. ఒక్క సినిమాతో సౌత్ లోని ప్రతి ఫిల్మ్ ఇండస్ట్రీలో మృణాల్ ఠాగూర్ సీతారామం సినిమాతో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది.ఇక ఆమెను సీతా అంటూ పిలుస్తూ.. ప్రేమ కురిపిస్తున్నారు. ఇక ఈ బ్యూటీ ఆన్ స్క్రీన్ పై ఉన్న హోమ్లీ లుక్ ఆఫ్ స్క్రీన్ లో కాస్త ట్రెండీగానే కనిపిస్తుందనే చెప్పాలి. బయట మాత్రం మృణాల్



ఠాకూర్... మోడరన్ లుక్ లో కనిపిస్తుంది. కొంతమంది దీనిపై కామెంట్స్ కూడా పెట్టారు. సీతా ఇలాంటి బట్టలు వేసుకోవద్దు అంటూ కామెంట్స్ పెట్టేవారు. తాజాగా మృణాల్ ఠాకూర్... ట్రెండీ లుక్‌లో కనిపించారు. గన్ చేతిలో పట్టుకొని... షర్ట్ ప్యాంట్ వేసుకొని... పోలీస్ ఆఫీసర్ లుక్ లో కనిపించింది. దీనికి నెటిజన్స్ సీత ఇన్ మల్టీ యూనివర్స్ మృణల్ ఎంటర్ ఇన్ పబ్జీ అని కామెంట్స్ పెడుతున్నారు. నిజానికి ఈ లుక్ సినిమా లోని ఓ సాంగ్‌లో ఇలా కనిపించారు. అక్షయ్ కుమార్ ఇమ్రాన్ హష్మీ కలిసి నటిస్తున్న సెల్ఫీ సినిమా నుంచి కుడియె నీ తెరి అనే సాంగ్ ను విడుదల చేశారు. ఈ సాంగ్ లో మృణాల్ ఠాగూర్ నటించింది. ఇక ఈ పాటలో మృణాల్ ఠాకూర్ గ్లామర్ షో



మునుపెన్నడూ లేని విధంగా.. మోడరన్ లుక్ లో కనిపించింది. క్యారెక్టర్ పరంగా చూస్తే సెల్ఫీ సినిమాలో ఆమెది ఒక హీరోయిన్ రోల్ అని తెలుస్తోంది. మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నానితో కలిసి ఒక సినిమా చేస్తుంది. నాని కెరియర్ లో ఇది 30వ సినిమా. ఇటీవలే గ్రాండ్ గా లాంచ్ అయిన ఈ మూవీ నాని 30 అనే వర్కింగ్ టైటిల్ తో సెట్స్ పైకి వెళ్లింది. తండ్రీ కూతుళ్ల కథతో నడిచే కథ అని ఇప్పటికే రిలీజ్ అయిన గ్లింప్స్ చూస్తే అర్థం అవుతుంది. ఇప్పుడు తల్లిగా మృణాల్ ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి.

## త్రివిక్రమ్-మహేశ్ కాంబో సినిమా

### పూజా,శ్రీలీలలకు తోడు భూమి పడ్నేకర్

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొదట ఏప్రిల్ 2023 లో సినిమాను విడుదల చేయాలని భావించారు.కానీ షూటింగ్ ఆలస్యం అవ్వడం వల్ల ఏప్రిల్ లో విడుదల చేయలేక పోతున్నట్లుగా ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. కొత్త విడుదల తేదీ విషయంలో చర్చ జరుగుతోంది.ఇదే సమయంలో సినిమాలోని నటీ నటుల విషయంలో కూడా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇప్పటికే



ఈ సినిమాలో హీరోయిన్ గా పూజా హెగ్డే నటిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. ఆ తర్వాత శ్రీ లీలా కూడా మరో హీరోయిన్ గా ఈ సినిమాలో నటించబోతున్నట్లుగా నిర్మాత స్వయంగా పేర్కొన్నాడు. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ హాట్ బ్యూటీ భూమి పడ్నేకర్ ను కీలక పాత్రలో చూపించబోతున్నారని తెలుస్తోంది. సెకండ్ హాఫ్ లో వచ్చే ఆ కీలక పాత్ర ను భూమి పడ్నేకర్ తో చేయించడం ద్వారా హిందీ ప్రేక్షకుల్లో కూడా సినిమాపై ఆసక్తి పెంచాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. లేడీ కానిస్టేబుల్ పాత్రకు గాను భూమి పడ్నేకర్ ను సంప్రదించారని.. ఆమె ఓకే చెప్పిందని కూడా ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుండి ఈ విషయమై ఎలాంటి స్పష్టత రాలేదు. హీరోయిన్ గా ఇద్దరు ముద్దుగుమ్మలు నటిస్తూ ఉండగా మరో హీరోయిన్ భూమి పడ్నేకర్ ను కూడా ఎంపిక చేయబోతున్నారనే వార్తలు మహేష్ బాబు ఫ్యాన్స్ లో ఆసక్తి ని రేకెత్తిస్తున్నాయి.

## మరోమారు వారసుడు కాంబో రిపీట్

### విజయ్‌తో వంశీ సినిమాకు దిల్‌రాజు ఓకే

మరోసారి 'వారసుడు' కాంబినేషన్ సెట్ అవుతోందా? దలపతి విజయ్-వంశీ పైడిపల్లి-దిల్ రాజు భారీ బడ్జెట్ చిత్రానికి రెడీ అవుతున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. ఇటీవలే ఈ ముగ్గురి కాంబినేషన్ లో తెరకెక్కిన 'వారసుడు' లో భారీ అంచనాల మధ్య తెలుగు -తమిళ్ లో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. తెలుగులో ఆశించిన ఫలితాలు సాధించనప్పటికీ తమిళ్ లో మాత్రం భారీ విజయం సాధించింది. విజయ్ ఇమేజ్ తో అక్కడ బాక్సాఫీస్ వసూళ్లతో షేక్ అయింది. దిల్ రాజు పంట పండింది. ఇక్కడ నష్టాలొచ్చినా అక్కడ సక్సెస్ తో బ్యాలెన్స్ అయింది. ఈ నేపథ్యంలో ఈ త్రయం మరోసారి భారీ బ్జడెట్ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్టోరీ లాక్ అయిందిట. ఇటీవలే వంశీ..దిల్ రాజు..విజయ్ ని కలిసి స్టోరీ వినిపించడం..నచ్చడంతో ఆయన ఒకే చెప్పడం జరిగిపోయాయట. ప్రస్తుతం వంశీ పైడిపల్లి ఆ స్టోరీ పైనే వర్క్ చేస్తున్నట్లు తెలిసింది. వీలైనంత త్వరగానే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించాలని విజయ్ కూడా భావిస్తున్నాడుట. ప్రస్తుతం విజయ్ ..లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'లియో'లో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే వంశీ సినిమానే సెట్స్ పైకి తీసుకెళ్లాలను కుంటున్నారుట. 'వారసుడు'కి తెలుగులో డివైడ్ టాక్ వచ్చింది. కంటెంట్ పరంగా రొటీన్ గా అనిపించడంతో ఇక్కడి ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేయలేకపోయారు. ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా పక్కా ప్లాన్ తో ఈ త్రయం ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా మార్కెట్ కూడా భారీగా పెరగడంతో విజయ్ మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పెద్దగా గ్యాప్ తీసుకోకుండా రెండవ సినిమాని వెంటనే తెలుగులో తెరకెక్కించాలన్నది ఆయన ఎ÷-లాన్ గా కనిపిస్తుంది. ఇక వంశీకి తమిళ్ లో రెండవ మూడవ సినిమా ఇది. ఇంతకు ముందు 'ఊపరి' చిత్రాన్ని రెండు భాషల్లోనే తెరకెక్కించి సక్సెస్ చేసారు. ఆ నమ్మకంతోనే విజయ్ డెబ్యూ అవకాశం కల్పించారు. 'బృందావనం'.. 'ఎవడు'..'మహర్షి' లాంటి సక్సెస్ లు వంశీ క్రియేటివిటీని చాటిన సంగతి తెలిసిందే.

## వెంకటేశ్ సైంధవ్‌లో ఆర్య కీలక రోల్

ఎట్టకేలకు విక్టరీ వెంకటేష్ సోలో ప్రాజెక్ట్ షురూ చేసిన సంగతి తెలిసిందే. 'సైందవ్' టైటిల్ తో ఓ సరికొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి హిట్ మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించడంతో అంచనాలు భారీగా ఏర్పడుతున్నాయి. వైవిధ్యమైన థ్రిల్లర్ చిత్రాలతో దర్శకుడిగా తనకంటటూ ఓ ఐడెంటిటీతో ముందుకెళ్తోన్న శైలేష్.. వెంకీని సరికొత్తగా ప్రజెంట్ చేయడానికి రెడీ అవుతున్నారు. సినిమా లో క్యాస్టింగ్ భారీ ఎత్తున ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బాలీవుడ్ నటుడు నవాజుద్దిన్ సిద్దీఖిని ఓ కీలక పాత్రకు ఎంపిక చేసారు. ఆయన ఎంట్రీతో సినిమాకి మరింత హైప్ క్రియేట్ అవుతుంది. నవాజ్ లాంటి నటుడు చేస్తున్నాడంటే? రొటీన్ కి భిన్నమైన సినిమానే అవుతుందని ఆశిస్తున్నారు. తాజాగా ఈ ప్రెస్టీజియన్ ప్రాజెక్ట్‌లో కి తమిళ స్టార్ హీరో ఆర్య కూడా చేరారు. ఇందులో ఆర్యని ఓ కీలక పాత్రకు ఎంపిక చేసినట్లు సమాచారం. ఇందులో ఆర్య పాత్ర చాలా శక్తివంతంగా ఉంటుందని...ఇప్పటివరకూ ఆర్య ఇలాంటి పాత్ర పోషించలేదని...నటుడిగా ఆయనకు ప్రత్యేకమైన ను తీసుకొచ్చే రోల్ అవుతుందని సమాచారం. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన సినిమా మార్చి నెలఖరు లేదా ఏప్రిల్ తొలి వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమా వెంకటేష్ కెరీర్ లో నే తొలి భారీ బ్జడెట్ చిత్రం కావడం విశేషం.నటుడిగా ఇప్పటివరకూ ఎన్నో సినిమాలు చేసారు. మల్టీస్టారర్ చిత్రాలతోనే ప్రేక్షకుల్ని మెప్పించారు. కానీ అవేవి భారీ నిర్మాణంతో చేపట్టినవి కావు. తొలిసారి వెంకీ భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తుండటం విశేషం. దక్షిణాదిన అన్ని భాషలతో పాటు..హిందీలోనూ చిత్రాన్ని పెద్ద ఎత్తున రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అప్పటి పరిస్థితుల్ని బట్టి ఈ చిత్రాన్ని భోజ్ పురిలో కూడా విడుదల చేసే ప్లాన్ లో ఉన్నట్లు తెలిసింది. భోజ్ పురిలో కూడా సినిమాలు రిలీజ్ చేసిన ఘనత మూవీ మోఘల్ రామానాయడుది. ఆయన జ్ఞాపకాల్ని స్మరించుకుంటూనే సైందవ్ ని అక్కడ కూడా రిలజ్ చేస్తే బాగుంటుందని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సైందవ్ ని వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com